
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
నిర్మల్
20
శనివారం 5 ఆగస్టు 2017



వైభవంగా వరలక్ష్మీ పూజలు

- ఇళ్లల్లో, దేవాలయాల్లో సామూహికంగా వ్రతాలు
- మహిళలను పేరంటాలకు ఆహ్వానించి తాంబూలాల అందజేత
- కన్నుల పండువగా పండుగ ఆచరణ
- దేవాలయాల్లో భక్తుల సందడి

వివరాలు లోపలి పేజీల్లో



భైంసాలో వరలక్ష్మీ వ్రతపూజ

జాడలేని వాన

- వారం రోజుల డెడ్‌లైన్
- వర్షాలు కురియకుంటే ఇక ఇంతే సంగతి
- గణనీయంగా పడిపోయిన భూగర్భ జలం
- గతం కన్నా మీటర్ లోతులోకి
- ప్రమాదఘంటికలు మోగిస్తున్న బోరు బావులు
- 32 శాతానికి పడిపోయిన వర్షపాతం
- తానూర్ మండల పరిస్థితి మరింత ప్రమాదకరం







జిల్లాను వర్షాభావం అలుముకుంది. ఇక్కడి ప్రజల ఆశలు పాతాళంలోకి జారుకుంటున్నాయి. వర్షకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సరియైన వర్షం లేక అంతటా నీటి కటకట మొదలైంది. క్రమ క్రమంగా భూగర్భజలం అడుగంటిపోతుండడం ఆందోళన రేకెత్తిస్తోంది. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం ఒక మీటర్ లోతుకి భూగర్భ జల మట్టం తగ్గిపోయింది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా వర్షపాతం గతం కన్నా 32శాతం తగ్గింది. జిల్లాలోని 19 మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కాగా తానూర్ మండలంలోని పరిస్థితి రోజు రోజుకూ మరింత దిగ జారుతోంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మరో వారం రోజుల్లోగా వర్షాలు ఒక మోస్తారుగా కురియనట్లయితే ఇక కరువు కరాళ నృత్యం మొదలవుతుందంటున్నారు. సాగు నీటికే కాదు... తాగునీటితో పాటు మనుషులతో పాటు పశువులు సైతం తల్లడిల్లిపోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతాయంటున్నారు.

ఆంధ్రజ్యోతి, నిర్మల్

8

బాసరలో భక్తుల రద్దీ



అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్‌లో వేచిఉన్న భక్తులు

8

వాగుల్లో ఇసుకాసురులు...!

పెంబి మండలంలో ఆగని అక్రమ రవాణా



పస్పుల వాగులో ట్రాక్టర్‌లో ఇసుక నింపుతున్న కూలీలు

5

9

అద్దె బాగోతాలపై ఆందోళన



ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న ప్రతినిధులు

ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా

ప్రత్యామ్నాయ ప్రణాళిక

- దాదారావు, మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి



నెన్నెల : జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా వరికి ప్రత్యమ్నయంగా సాగు చేసే పంటల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి దాదారావు పేర్కొన్నారు. వరినాట్లు వేసుకునేందుకు మరో వారం, పది రోజుల సమయం ఉన్నదనీ, అప్పటికీ వానలు కురవకపోతే జిల్లాలో ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు తీసుకుంటామని 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో పంటల పరిస్థితి ఎలా ఉంది ?

అధికారి : జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదువుతున్నది. చెరువులు, ప్రాజెక్టుల్లో నీరు లేక వరి నాట్లు వెనుకబడ్డాయి. మరో వారం, పది రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే 70 శాతం వరి నాట్లు పడవు. పత్తి పంటకు కూడా నష్టం వాటిల్లే అవకాశాలున్నాయి.

ఆంధ్రజ్యోతి : వరి నారుమడులు ముదిరిపోతున్నాయి. 40 రోజులు దాటాక నాటువేస్తే ఆశించిన దిగుబడి వస్తుందా?

అధికారి : వరి నారు ముదిరితే దిగుబడి కొంత తగ్గే అవకాశం ఉంది. నారు ముదిరిన రైతులు మళ్లీ విత్తనాలు చల్లుకుంటున్నారు. 2014లో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నప్పుడు అక్టోబరు నెలాఖరులో వర్షాలు కురవడంతో అప్పట్లో పంటలు పండాయి. నారు అందుబాటులో ఉండి నీరుంటే ఎప్పుడైన వరి నాట్లు వేసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి : ప్రత్యామ్నయ పంటల కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

అధికారి : వరికి ప్రత్యమ్నయంగా సాగు చేసే పంటల కోసం కార్యాచరణ రూపొందిస్తున్నాం. కావాల్సిన విత్తనాల ఇండెంట్‌ను రూపొందించి రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిస్తాం.


ఆంధ్రజ్యోతి : ప్రత్యామ్నయంగా ఏ పంటలు వేసుకోవాలి ?

అధికారి : వరి నాట్లు పడకపోతే మక్క, కంది, జొన్న, పొద్దు తిరుగుడు, వేరుశనగ పంటలు సాగు చేసుకోవచ్చు. కావాల్సిన విత్తనాలు సబ్సిడీపై సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నాం. గ్రామాల్లో ఆరుతడి పంటలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో వ్యవసాయ యంత్రీకరణ పథకం అమలవుతున్నదా?

అధికారి : గత ఆర్థిక సంవత్సరంలో 30 నుంచి 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు అందజేశాం. ఈ సంవత్సరానికి బడ్జెట్ రావాల్సి ఉన్నది.





సెర్ప్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ (ఫైల్)

క్రమబద్ధీకరణ ఎప్పుడు?

- చాలీచాలని వేతనాలతో సెర్ప్ సిబ్బంది పాట్లు
- పట్టించుకోని సర్కారు
- ఆపరేటర్లు, అకౌంటెంట్ల సమ్మె బాట

నెన్నెల : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్ల సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదు. నెలల తరబడి జీతాలు అందక వారి కుటుంబాలు దుర్భర జీవితాలు గడుపుతున్నాయి. ఎప్పటికైనా క్రమబద్ధీకరించకపోతారా అనేఆశతో ఏళ్లతరబడి చాలీచాలని వేతనాలతో ఊడిగం చేస్తున్నారు. హెచ్‌ఆర్ ఎంప్లాయిస్‌గా గుర్తించి రెగ్యూలర్ చేస్తామని ఇచ్చిన హామిని ప్రజాప్రతినిధులు, అధికారులు మర్చిపోయారు. ప్రభుత్వాలు మారినా మండల సమాఖ్యల ఆధ్వర్యంలో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్ల బతుకులు మారడం లేదు.

● అంతంత మాత్రంగానే జీతాలు

మహిళా సంఘాలను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటైంది. మండలాలవారీగా కార్యాలయాలను ఏర్పాటుచేసి, సేవలను విస్తరించారు. ఇందులో భాగంగా ఏపీఎం, సీసీలతో పాటు అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించారు. జిల్లా వ్యాప్తంగా మండలానికి ఇద్దరి చొప్పున కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, ఒక అటెండర్ విధులు నిర్వహిస్తున్నారు. వీరికి రూ. 2 వేల నుంచి రూ. 7 వేల వరకు మాత్రమే వేతనాలు అందు తున్నాయి. ఇదే కార్యాయాల్లో పనిచేసే ఏపీఎం, సీసీ, సీఏలను గుర్తించిన ప్రభుత్వం అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లను విస్మరించడంతో వారు ఆందోళన చెందుతున్నారు. మహిళా సాధికారత, గ్రామీణ స్థాయిలో పేదరిక నిర్మూలన మొదలైన కీలక పథకాల అమలు, రికార్డులు, పుస్తక నిర్వహణ, ఆడిటింగ్ వీరి బాధ్యతలు. 21 రకాల సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఎప్పటికప్పుడు అన్ని రకాల కంప్యూటర్ ఆధారిత రిపోర్టులను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు లావా దేవీలను ఎప్పటికప్పుడు కంప్యూటర్ ఆపరేటర్లు నమోదు చేస్తే తప్ప పనులు ముదుకు సాగని పరిస్థితి ఉంటున్నది. వీరు లేనిదే ఐకేపీ కార్యాలయాల్లో ఫైల్ కదలడం కష్టమే! ఇంత చేస్తున్నా తమ శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదనే ఆందోళనలో ఉన్నారు.

● సమ్మెబాట..

ఈ క్రమంలో సెర్ప్ సిబ్బంది నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఆగస్టు 1న డీపీవోకు సమ్మె నోటీసు అందజేశారు. సమస్యలు సత్వరమే పరిష్కరించక పోతే ఆగస్టు 16 నుంచి సమ్మెలో పాల్గొంటామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించామనీ, స్పందన లేకపోవడంతో సమ్మె అనివార్యం అయిందని చెబుతున్నారు. సిబ్బంది సమ్మె చేపడితే మండల స్థాయిలోని స్త్రీనిధి, బ్యాంకు రుణాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్స్, మండల సమాఖ్యల పుస్తకాల నిర్వాహణ, ఆడిట్ మీటింగ్‌ల నిర్వహణ ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ సేవలు నిలిచిపోనున్నాయి.

శ్రమను దోచుకుంటున్నారు

- బండి కిరణ్‌గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ప్రభుత్వం అందరినీ గుర్తించింది. అంగన్‌వాడీలు, ఆశాకార్యకర్తల లాంటివారికి పెద్దమొత్తంలో జీతాలు పెంచారు. కాని పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేట్లు, అకౌంటెంట్లు, అటెండర్లను క్రమబద్ధీకరించడం లేదు. ఏళ్ల తరబడి వెట్టి చాకిరీ చేస్తున్నప్పటికీ కనీస వేతనం అందకపోవడంతో కుటుంబపోషణ భారంగా మారింది. గత ప్రభుత్వం మా సేవలను గుర్తిస్తూ సర్క్యూలర్ (261-హెచ్‌ఆర్, సెర్ప్-2013) జారీ చేసింది. అప్పట్లో సీబీడీ, హెచ్‌ఆర్ కల్పిస్తూ నియామక పత్రాలు ఇచ్చారు. కానీ ఇంతవరకు అమలు చేయలేదు. ఉద్యోగ భద్రత కల్పించి కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 10,500, అటెండర్‌లకు రూ. 7 వేల జీతం ఇవ్వాలి. సమస్య సరిష్కారం కాకపోతే సమ్మెకు దిగుతాం. ఇప్పటికే సమ్మె నోటీసు అందజేశాం.

క్రమబద్ధీకరించాలి

- శోభారాణి, కంప్యూటర్ ఆపరేటర్, మంచిర్యాల




పుష్కర కాలంగా మండల సమాఖ్యలో విధులు నిర్వహిస్తున్నా ఇంత వరకు మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించలేదు. చాలీచాలని జీతాలతో మా కుటుంబాలు దుర్భర జీవితం గడుపుతున్నాయి. అభయహస్తం పెన్షన్, స్కాలర్‌షిప్స్, హరితహారం, స్వచ్ఛభారత్ మిషన్ లాంటి ఎన్నో ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేస్తున్నాం. ఆపరేటర్లు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలవుతాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, వీవోఏలు ఇలా అందరికీ జీతాలు పెంచారు. కాని మమ్మల్ని మాత్రం విస్మరించారు.

ఆధ్యాత్మికం

దేవతల సంతృప్తి కోసమే యజ్ఞం

- దుద్దిళ్ళ నారాయణశర్మ, శ్రీ సత్యనారాయణస్వామి దేవాలయ వేదపండితులు, గూడెం

దండేపల్లి : అగ్ని ద్వారా ఆహుతులు సమర్పించుకోవడమే యజ్ఞం. దీనిని హవనం, యాగం, హోమమని కూడా పిలుస్తారు. దేవతలకు తృప్తి కలిగించడమే యజ్ఞం లక్ష్యం. సాధారణంగా యజ్ఞం అనేది అగ్ని వద్ద వేదమంత్రాల సహితంగా జరుగుతుంది. యజ్ఞాల్లో మంత్రాలు చదివేటప్పుడు చివరన స్వాహా అన్న పదాన్ని ఉచ్ఛరించడం వల్ల మనిషి చేసే పూజలు, ప్రార్థనలు, మంత్రాలు అన్నీ దేవుడికి చేరుతాయి. బ్రహ్మాదేవుడు పెద్ద కుమారుడు అగ్ని అని విష్ణుపురాణం చెబుతోంది. అగ్ని దేవుడి భార్య స్వాహా. అగ్నికి దక్షిణంలో భార్య స్వదాదేవి, ఎడమ వైపున స్వాహాదేవి ఉంటుంది. దైవకార్యాల్లో ఆయనకు సమర్పించే ఆజ్యం, హవిస్సు, అన్నింటిని స్వాహాదేవి స్వీకరించి ఏ దైవం కోసం ఆ హోమం చేస్తున్నామో వారికి అందజేస్తుంది. బ్రహ్మాదేవుడు పితృదేవతా గుణాలకు శ్రాద్ధకర్మలలో తర్పణ పూర్వకంగా సమర్పించే పదార్థాన్ని ఆహారంగా నియమించాడు. బ్రహ్మణులు తర్పణాలు ఇస్తున్నప్పటికీ పితృదేవతలకు సంతృప్తి కలగలేదు. పితృగణాలు బ్రహ్మను ప్రార్థించగా ఆయన ధాన్య నిమగ్నుడై మానస పుత్రికను సృష్టించి ఆమెకు స్వదాదేవి అని పేరు పెట్టి పితృదేవతలకు పత్నిగా నియమించారు. ఆనాటి నుంచి పితృదేవతలు, మహర్షులు, విప్రులు, మానవులు స్వదాదేవిని పూజిస్తూ ఆమె అనుగ్రహంతో పితృదేవతలను సంతృప్తిపరుస్తూ వస్తున్నారు.



Employee Voice

ఉద్యోగి వాయిస్

సర్వీస్ నిబంధనలు రూపొందించాలి

- వై. వీరశంకర్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు



మంచిర్యాల టౌన్ : ఉపాధ్యాయులు ఏకీకృత సర్వీస్ నిబంధనలకు భారత రాష్ట్రపతి ఆమోదం పొందినందున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక సర్వీస్ నిబంధనలు రూపొందించాలి. రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్న డైట్, జూనియర్ లెక్చరర్, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ఉద్యోగోన్నతులను వెంటనే చేపట్టాలి. ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతి కల్పించడం వల్ల పర్యవేక్షణ పోస్టుల భర్తీ జరిగి, విద్యావ్యవస్థలో సత్ఫలితాలు వస్తాయి. అలాగే ఉద్యోగోన్నతుల వల్ల ఖాళీ అయ్యే పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయవచ్చు. తద్వారా నిరుద్యోగులకు మేలు జరుగుతుంది. రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య చికిత్సలకు ఉద్యోగులకు అవకాశమివ్వాలి. ఆమేరకు ఆరోగ్యకార్డుల ద్వారా ప్రయోజనం కల్పించాలి. అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగులకు సహకరించాలి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలనే గురుకుల పాఠశాలలుగా మార్చాలి. ప్రతి ఉన్నత పాఠశాలకు పీఈటీ, హిందీ, తెలుగు పండిట్ పోస్టులను వెంటనే మంజూరు చేయాలి.

'గుడుంబా నియంత్రణకు పకడ్బందీ చర్యలు'



నిందితులతో ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ

నిర్మల్‌కల్చరల్: నిర్మల్ జిల్లాలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. గుడుంబా రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి నిమగ్నమయ్యారు. ఎక్సైజ్ సీఐగా సంపత్ కృష్ణ బాధ్యతలను స్వీకరించగానే గుడుంబాపై దృష్టి సారించారు. కల్తీ కల్లు, గంజాయి నియంత్రించేందుకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ నడుం బిగించింది. గుడుంబా తయారీకి అవసరమైన బెల్లం విక్రయదారులపై కూడా దృష్టి సారించింది. సారంగాపూర్ మండలంలోని ఆలూర్ గ్రామంలో దాడులు నిర్వహించి ఒక మహిళను అదుపులోకి తీసుకొని విచారించగా డొంక కదిలింది. దిలావర్‌పూర్ గుండంపల్లి గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి అనే వ్యక్తి కల్తీ కల్లును సరఫరా చేశాడని ఆమె పోలీసులకు తెలిపింది. 60 కిలోల క్లోరల్ హైడ్రేడ్ పౌడర్‌ను కొద్దిరోజుల క్రితం స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నిర్వహించిన దాడిలో 4 కిలోల క్లోరల్ హైడ్రేడ్ స్వాధీనం చేసుకున్నారు.

కల్తీ కల్లు విక్రయిస్తున్నారన్న నేరంపై ఆలూర్ గ్రామానికి చెందిన స్వర్ణతో పాటు క్లోరల్ హైడ్రేడ్ సరఫరా చేసిన గుండంపల్లికి చెందిన రవీంధర్ రెడ్డిని అరెస్టు చేసి శుక్రవారం వారిని రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి 4 కిలోల క్లోరల్ హైడ్రేడ్ పౌడర్‌ను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేశారు.

పునరావాసంతో ఆర్థికాభివృద్ధి

అక్రమ మద్యం, గుడుంబా స్థావరాలను అరికట్టడానికి గట్టి నిఘాను చేపడుతున్నట్టు ప్రొహిబిషనరీ ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ తెలిపారు. కల్తీ కల్తీ కల్లు విక్రయించే మహిళతో పాటు దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన రవీంధర్‌రెడ్డిపై కేసు నమోదు చేశామన్నారు. కల్తీ కల్లు అమ్మకాలను నిరోధిస్తామని వెల్లడించారు. గుడుంబా తయారు చేయడాన్ని మానుకోవాలని, పునరావాస పథకాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. జిల్లాలో 18 మందిని పునరావాసానికి ఎంపికయ్యారన్నారు. కిరాణ కొట్టు, గొర్రెల పథకం, చిరు వ్యాపారాల ద్వారా పునరావాసాన్ని కల్పిస్తామన్నారు. ఒక్కొక్క లబ్దిదారునికి రూ.2లక్షలను సబ్సిడీపై రుణాన్ని మంజూరు అవుతుందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బెల్ట్ షాపులను నియంత్రించడం, అక్రమ గుడుంబా తయారిని అరికట్టడానికి పలు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ బాలకృష్ణ, జ్యోతితో పాటు భైంసా ఎస్‌ఐ శంకర్‌లు పాల్గొన్నారు.

కారు ఆటో ఢీ: ఐదుగురికి గాయాలు



బోల్తా పడ్డ ఆటో



మృతి చెందిన నర్సింలు

ఉట్నూర్: ముందర వెళుతున్న కారును ఆటో ఢీ కోట్టింది. దీంతో ఐదుగురికి గాయా లు అయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం ఉట్నూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎక్స్‌రోడ్డు వైపు నుంచి ఉట్నూర్‌కు వస్తున్న ఆటో ముందర ఉన్న కారును వెనుక నుంచి ఆటో ఢీ కోట్టడంతో బొల్తా పడింది. డ్రైవర్ అనిల్, హర్కాపూర్‌కు చెందిన రాజవ్వ, అర్చన, మల్లికలకు గాయాలు అయ్యాయి. నర్సింలు చికిత్స పొందుతూ మరణించాడు. ఆటో డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఎస్సై ఠాకూర్ సంతోష్‌సింగ్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మందపల్లిలో ఫారెస్ట్ అధికారుల విస్తృత తనిఖీ



కలపను కోసే మిషన్‌ను స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ సిబ్బంది

పెంబి: నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని మందపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన కలపను ఖానాపూర్, పెంబి ఫారెస్టు అదికారులు ఎఫ్‌డివో రవీంధర్ కార్పెంటర్ ఇంటిని తనిఖీ చేశారు. రూ.1లక్ష విలువ చేసే కలప, మిషన్‌ను స్వాధీనం చేసుకునారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎఫ్ఆర్‌వో జై పాల్ రెడ్డి, స్ట్రైకింగ్ పోర్సు, బేస్‌క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని దూద్‌గండి సమీపంలోని జాతీయ రహదారిని దాటుతున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ సం ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. యాపల్‌గూడ గ్రామానికి చెందిన సిడాం లక్ష్మణ్(45) రోడ్డు దాటే సమయంలో నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న (టీఎస్01 యూఏ 1786) నెంబర్ గల బస్సును ఢీ కొ ట్టింది. వెంటనే 108లో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై వెంకన్న తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.



మృతి చెందిన సిడాం లక్ష్మణ్

పేకాట రాయుళ్ల అరెస్టు

దిలావర్‌పూర్: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న అదే గ్రామానికి చెందిన ఎనిమిది మందిని శుక్రవారం ఎస్సై ఎండి ఆసిఫ్ పట్టుకున్నారు. వారి నుంచి రూ. 14,900/-నగదు, 104 పేకాట కార్డులను స్వాధీనంచేసుకున్నారు. నిందితులను ఆరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎండి ఆసిఫ్ తెలిపారు.

వ్యవసాయ మోటార్ల నుంచి కాపర్ వైర్ చోరీ

సోన్: నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని జాప్రాపూర్, గంజాల్ గ్రామాల పరిధిలోని సరస్వతీ కెనాల్ వద్ద ఉన్న మోటార్ల నుంచి కాపర్ వైర్‌ను దొంగలించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. జాప్రాపూర్, గంజాల్ గ్రామాల్లో రాత్రి పూట దొంగలు సరస్వతీ కెనాల్ ఒడ్డుపై అమర్చిన మోటార్లను పగులగొట్టి దానిలో నుంచి కాపర్ వైర్‌ను దొంగలిస్తున్నారు. జాప్రాపూర్ గ్రామానికి చెందిన రెండు మోటార్లు, గంజాల్‌కు చెందిన ఎనిమిది మోటార్లను దొంగలు పగులగొట్టారు. రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ బాలరాజు పేర్కొన్నారు.

'నేరేళ్ల ప్రజలపై పోలీసుల దాడి సిగ్గు చేటు'

కడెం: నేరేళ్ల ప్రజలపై పోలీసులు దాడి చేయడం సిగ్గు చేటని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సునారికారి రాజేశ్, మండలాధ్యక్షుడు రాజేంధర్ విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ప్రజలు, ప్రజా సంఘాలను, ప్రతిపక్షాలను, వామ పక్షాలను విమర్శించడం ముఖ్యమంత్రి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. విద్య, వైద్యం, రైతాంగం, కార్మికులపై ప్రశ్నించే గొంతును అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రగతి భవన్ నుంచి మహిళలని చూడకుండా పోలీసులు దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.

భైంసాలో బైక్ చోరి

భైంసా: నిర్మల్ జిల్లాలోని పట్టణంలోని నర్సింహనగర్ కాలనీ పరిధిలోని డాక్టర్స్ అసోసియేషన్ భవనం సమీపంలో గురువారం అర్ధరాత్రి పార్కింగ్ చేసి ఉంచిన పల్సర్ బైక్ (ఏపీ01 ఆర్ 8989) చోరికి గురయ్యింది. కాలనీలో నివాసం ఉంటున్న లోగం సాయినాథ్ రోజువారి లాగనే తన వాహనాన్ని పార్కింగ్ చేశాడు. రాత్రి వేళలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. సాయినాథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అడవిపంది దాడిలో మహిళకు గాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన మహిళ

ఖానాపూర్ రూరల్: మండలంలోని తర్లపాడ్ గ్రామానికి చెందిన నాగెల్లి లక్ష్మిపై అడవి పందులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం పంట పోలంలో వరినాట్లు వేస్తుండగా అకస్మాత్తుగా పందుల గుంపు వచ్చింది. వరినాట్లు వేస్తున్న మహిళపై దాడి చేశాయి. వెంటనే ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు. అక్కడే ఉన్న మరో ముగ్గురు మహిళలు తప్పించుకోవడంతో ప్రమాదం తప్పింది. అడవిపందుల బెడద నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి
నిర్మల్
4
నిర్మల్ । శనివారం 5 ఆగస్టు 2017
నిర్మల్ । నిర్మల్ అర్బన్ । నిర్మల్ రూరల్ । సోన్ । దిలావర్‌పూర్ । సారంగపూర్ । నర్సాపూర్(జి) ।

నేడు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత రాఖీల పంపిణీ

నిర్మల్‌రూరల్: నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా రాఖీలను పంపిణీ చేయడం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం నాయకులు మార్కంటి జీవన్, ఎంబడి చంద్రశేఖర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాఖీలను పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత, ఈద్‌గాంలో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ఈ రాఖీలను అం దించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కృష్ణంరాజు హాజరవుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

వంట గది నిర్మాణానికి భూమి పూజ

సోన్: మండలంలోని గంజాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని వంట గది నిర్మాణానికి శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, నీటి సంఘం చైర్మన్ మోహినొద్దిన్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి ఈ వంట గది నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. వంట గది నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సహేరాబాను, ఎంపీటీసీ గంగయ్య, ఆదనపు కార్యక్రమ అధికారి పి. లక్ష్మారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ గంగయ్య, టీఏ సాయినాథ్, నర్సింగ్‌రెడ్డి, ఎఫ్ఏ నరేష్, వీడీసీ సభ్యులున్నారు.

శ్మశాన వాటిక నిర్మాణానికి భూమి పూజ


శ్మశాన వాటిక నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

నిర్మల్‌రూరల్: నిర్మల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో శుక్రవారం శ్మశాన వాటిక నిర్మాణానికి సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి శ్మశాన వాటిక, వంటగది నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. స్మశాన వాటికల వద్ద అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహేశ్‌రెడ్డి, ఆదనపు కార్యక్రమ అధికారి లక్ష్మారెడ్డి, టీఏలు స్వరాజ్, సాయిచరణ్, నర్సింగ్‌రెడ్డి, ఏస్ఎంసీ చైర్మన్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, ఎఫ్ఏ గంగాధర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఫిజికల్ సైన్స్ టీచర్లకు వర్క్‌షాప్

నిర్మల్‌కల్చరల్: జిల్లాలోని వివిధ యాజమాన్యాల కింద పని చేసే ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఫిజికల్ సైన్స్ టీచర్ ఫోరం ఒక ప్రకనటలో తెలిపింది. పాఠశాలల్లో విజ్ఞాన అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఫిజికల్ సైన్స్ బోధనను సులభతరం చేసేందుకు గాను ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో మేధాశక్తిని పెంపొందించడం కోసం రాష్ట్ర స్థాయిలో ఫోరం ఏర్పడిందని భౌతిక, రసాయన శాస్త్రాల ఉపాధ్యాయులకు ఉపయుక్తమైన అంశాలపై ప్రయోపూర్వకంగా తెలుసుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన శిక్షణలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. శనివారం ఇంద్రానగర్‌లోని యంఎస్ ఫంక్షన్ హల్‌లో ఉదయం 9 గంటలకు వర్క్‌షాపు ప్రారంభమవుతుందని ఆదివారం వరకు కొనసాగనున్నట్లు వారు తెలిపారు.

సాంకేతిక కారణంగా నిలిచిపోయిన బ్యాంకు సేవలు

నర్సాపూర్(జి): నర్సాపూర్(జి) మండల కేంద్రంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో శుక్రవారం సాంకేతిక లోపం కారణంగా బ్యాంకు వచ్చే వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. బ్యాంకుల్లో విద్యుత్‌ను సరఫరా చేసే యూపీఎస్ మొరాయించడంతో బ్యాంకు సేవలు నిలిచిపోయాయి. దీంతో ఖాతాదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



బ్యాంకు ఎదుట ఉన్న రైతులు

బ్యాంక్ ఖాతాల్లో జమ కానున్న ఉపాధి కూలీల వేతనాలు!

● బ్యాంకు ఖాతాలకు ఆధార్ సంఖ్య అనుసంధానం ● ఉపాధి హామీ కూలీల వివరాల సేకరణలో ఫీల్డ్ అసిస్టెంట్లు

దిలావర్‌పూర్: అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పారదర్శకం కోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటి వరకు కూలీల వేతనాలను పోస్టాఫీసుల ద్వారా చెల్లించడంతో కూలీలు పలు రకాల ఇబ్బందులు పడ్డారు. సకాలంలో వేతనం చేతికందక తీవ్ర ఇబ్బంది ఎదుర్కున్నారు. అయితే ఇకపై కూలీల వేతనాలను కూలీల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అందు కోసం కూలీల ఆధార్ సంఖ్యను బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేసే పనిలో క్షేత్ర సహాయకులు నిమగ్నమయ్యారు. ఈ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీల వివరాలను సేకరించే పనిలో ఉన్నారు. ఈ విధానం అమలు జరిగితే కూలీల శ్రమ ఫలితంలో పారదర్శకతకు చోటు లభించనుంది.

కూలీల శ్రమదోపిడికీ అడ్డుకట్ట..

ఉపాధి హామీ కూలీలకు పోస్టాఫీసుల ద్వారా ఇంత కాలం వేతనాలు చెల్లిస్తున్నారు. పోస్టాఫీసు సిబ్బంది చేతివాటం ప్రదర్శించేవారు. వేతనాల చెల్లింపుల్లో ఎన్నో అక్రమాలు చోటు చేసుకున్నాయి. కూలీలకు తెలయకుండానే వేతనాలు స్వాహా చేశారన్న ఆరోపణలు గతంలో వచ్చాయి. అయితే కూలీల వేలిముద్రల ఆధారంగా చెల్లింపులు చేసినా అక్రమాలు ఆగలేదు దీంతో బ్యాంకు ఖాతాల ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం సంకల్పించింది. అందుకు సంబంధించిన వివరాల సేకరణకు ఆదేశించింది.


బ్యాంక్ అకౌంట్ నంబర్ల అనుసంధానం ప్రక్రియను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో(ఫైల్)

ఆధార్ అనుసంధానంతో అవినీతికి చెక్..

ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకం కూలీల వేతనాల చెల్లింపులో చోటు చేసుకున్న అక్రమాలకు చెక్ పెట్టాలన్న సంకల్పంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది కూలీల బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేయడం ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల్లో కూలీ వేతనం జమయ్యేలా చర్యలు చేపట్టారు. వివిధ బ్యాంకుల్లో ఖాతాలున్నప్పటికీ ఆధార్ అనుసంధానం చేసిన ఖాతా ద్వారానే వేతనం పొందే వీలుంది.

వివరాల సేకరణలో ఫీల్డ్ అసిస్టెంట్లు..

కూలీల వేతనాల చెల్లింపులకు బ్యాంకు ఖాతాకు ఆధార్ సంఖ్య అనుసంధానించే పనిలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు నిమగ్నమయ్యారు. ఖాతాలు లేని కూలీలను వెంటనే ఖాతా లు తెరువాలని సూచిస్తున్నారు. కూలీలందరి బ్యాంకు ఖాతా లు, ఆ ధార్ నెంబర్, జాబ్‌కార్డు నెంబర్‌లతో పూర్తి వివ రాలను నమోదు చేయనున్నారు.

వివరాల సేకరణ ప్రక్రియ కొనసాగుతుంది..



మండలంలో ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాల నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతుంది. అన్ని గ్రామాల కూలీల వివరాలన్నింటితో నమోదు ప్రక్రియను ప్రారంభిస్తాం.

- జగన్నాథ్, ఏపీవో, ఈజీఎస్.

అంతటా ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

నిర్మల్ కల్చరల్: వరలక్ష్మీ వ్రతాన్ని నిర్మ ల్‌లో శుక్రవారం ఘనంగా జరుపుకొని మహిళలు నోములు నోచుకున్నారు. పట్ట ణంలోని దేవరకోట, దుర్గామాత ఆలయా లతో పాటు శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఇతర పాఠశాలలు ప్రధాన ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకున్నారు. శ్రావణ మాసం ప్రతి రెండో శుక్రవారం వరలక్ష్మీ నోములు నోచుకుంటారు. మహిళలు పెరంటాలను పిలిచి వారికి పసుపు కుంకుమ, తాంబులం వాయినాలు ఇస్తారు. దేవరకోట ఆలయంలో ఆచార్య కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రతానికి విశేష సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఆలయ చైర్మన్ ఆమెడ కిషన్, ఈవో వామన్‌రావులు, ధర్మకర్తలు రామాంజనేయులు, శ్రీధర్, నవీన్ పూజారి పాల్గొన్నారు. దుర్గామాత ఆలయంలో నిర్వహించిన వ్రతంలో లక్కిడి జగన్మోహన్‌రెడ్డిని ఆలయ కమిటీ సన్మానించింది. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు బాసర, భైంసా, ఖానాపూర్, కడం తదితర ప్రాంతాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఆనందోత్సాహలతో జరుపుకున్నారు.


ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్: మండలంలో వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. లక్ష్మీ దేవికి అత్యంత విశిష్టమైన శ్రావణమాసం వరలక్ష్మీ శుక్రవారం పురస్కరించుకుని మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఇంటిని శుద్ధి చేసి చక్కగా ఆలంకరించి అమ్మవారి విగ్రహాన్ని నిలిపి కొలిచారు. ఇంటికి ముత్తయిదువులను పిలిచి వాయినాలు, తాంబులాలు అందించి ఆశీ ర్వాదం పొందారు.

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని నర్సాపూర్ గ్రామంలోని వివేకానంద విద్యాలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రత వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు వరలక్ష్మి వ్రతంలో విద్యార్థులు పాల్గొని భక్తితో పూజలు నిర్వహించారు.

'కేసీఆర్ పర్యటనకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలి'

సోన్: ఈ నెల 10న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీ వ పథకానికి శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్నందున ఆ సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మోహినొద్దిన్ అన్నారు. శుక్రవారం ఆయ న మాట్లాడుతూ ఎస్సారెస్పీ ఆధునీకరణ పనులను వెయ్యి కోట్లతో శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వస్తున్నందున సోన్ మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు కార్యకర్తలు కార్యచరణ రూపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సోన్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ రెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సయ్య, మాధాపూర్ సర్పంచ్ రమేష్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు నర్సయ్య, జగన్, నర్సు రాజేశ్వర్, లక్ష్మి వినోద్, రామ్, తదితరులున్నారు.

రామాలయంలో 12 రాశులకు మొక్కలు నాటిన భక్తులు

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్ గ్రామంలో రామాలయంలో శుక్రవారం 12రాశులకు సంబంధించిన 12మొక్కలను అస్త్రం బాబా ధర్మ సంస్థ భక్తురాలు విజయలక్ష్మి మొక్కలను నాటారు. ఆమెతో పాటు యూత్ నాయకులు, వీడీసీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ ముత్యం, క్యాషియర్ హన్మంత్, యూత్ నాయకులు మహిపాల్, రాజు, సతీశ్, ప్రవీణ్, సాగర్, సాయిరాం, గోపిలున్నారు.


మొక్కలు నాటుతున్న భక్తులు

ఎస్‌టీయూ మండల కార్యవర్గం ఏర్పాటు

నిర్మల్ కల్చరల్: ఎస్‌టీయూ నిర్మల్ మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఉమామహేశ్వర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు వి.ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా బి. గంగాధర్, యంవీ.లక్ష్మి, ఎస్ తే జ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రావు, కార్యదర్శులుగా డిశ్రావణ్, ఎం.సుజాత, గంగామణి, జిల్లా కౌన్సిలర్‌గా సాగర్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా రాజేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు డి రామారావు, ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్‌లు తెలిపారు.

హరిత హారంలో మొక్కలు నాటిన ఎస్ఐ

నిర్మల్ రూరల్: మండలంలోని చిట్యాల్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో నిర్మల్ రూరల్ ఎస్ఐ సునీల్‌కుమార్ శుక్రవారం పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారంలో కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానస రమేష్‌రెడ్డి, నాయకులు చిన్నయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

'పొలాల అమావాస్యను ప్రభుత్వం గుర్తించాలి'

దస్తూరాబాద్: తెలంగాణ ప్రభుత్వం పొలాల అమావాస్యను గుర్తించి అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ నేతకాని సంఘం జిల్లా నాయకులు దుర్గం పోశలింగు అన్నారు. ఈ సందర్భంగా పొలాల అమావాస్యను అధికారిక పండుగగా గుర్తించాలని కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 15 శాతం నుంచి 30 శాతం వరకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుర్గం శంకర్, గోపీ, గంగాధర్, స్వామి, తిరుపతి, కామెర శంకర్ లింగం, బుచ్చి మల్లయ్యలున్నారు.

వాగులను కొల్లగొడుతున్న ఇసుకాసురులు!

- పెంబి మండలంలో ఆగని ఇసుక అక్రమ రవాణా
- పట్టించుకోని అధికారులు

పెంబి: మండలంలోని వాగులు వంకల వెంట ఇసుకాసురులు పాగా వేస్తున్నారు. కొద్ది రోజులుగా భారీ ఎత్తున ఇసుకను తరలించి సమీప గ్రామాల్లో పెద్ద ఎత్తున నిల్వలు చేస్తున్నారు. ఆనంతరం గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తూ రూపాయలు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యవహారం అంతా పట్ట పగలే వాగుల్లో ఇసుక తవ్వడమే కాకుండా ప్రధాన రోడ్డు వీదుగానే రోజంతా ట్రాక్టర్లతో యధే చ్ఛగా తరలిస్తున్నారు. అయినా తమ శాఖల అధికారులు ఎవరు స్పందించక పోవడం పలు విమర్శలకు తవిస్తోంది.



వాగుల్లో ఇసుక తీసిఉన్న దృశ్యం

మందిపల్లి, కడెం వాగుల్లోంచి తరలింపు..

ఖానాపూర్, పెంబి మండలాల మధ్య గల రాజుర శివారులోని పల్కేరు వాగుతో పాటు పెంబి మండలంలోని ఇటిక్యాల్, పస్పుల పంచాయితీల పరిధిలోని కడెం వాగు నుంచి ఇసుకను భారీగా ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. తరలించిన ఇసుకను పలు చోట్ల ఏర్పాటు చేసిన ఒక్కో డంప్‌లో సుమారు 20 ట్రాక్టర్ల ఇసుకను నిల్వ చేస్తున్నారు. డంప్ చేసిన ఇసుకను ప్రజలు కోరిన వెంటనే ట్రాక్టర్లతో పలు మార్గాల గుండా, నేరుగా తీసుకెళ్లి అందిన మేరకు దోచుకుంటున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తుండటంతో పలు గ్రామాల్లోని ప్రజలు దుమ్ము, దుళితో పాటు శబ్ద కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు. పంటలపై సైతం దుమ్ము పడి పంట ఎదుగుదల లోపించి నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పడిపోతున్న భూగర్భ జలాలు..

వాగులు, వంకల నుంచి ఇసుక తరలించడం ద్వారా నీటి నిల్వలు పడి పోయి భూగర్భ జల మట్టం తగ్గుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఇసుక దందా సాగుతున్నా ఆయా శాఖల అధికారులు పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా భుగర్భ గనులు, మైనింగ్, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు ప్రకృతి సంపద తరిగి పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని అక్రమ రవాణాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నిర్మల్‌టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని ఆహంకార పూరిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కమ్యూనిస్టుల చరిత్ర తెలియకుండా చరిత్రను వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు. ఈ వాఖ్యలను తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నామన్నారు. తన నోటి దురుసుతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోవడం అవివేకమన్నారు. అనంతరం పట్టణంలోని సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్‌రావు, గౌతం కృష్ణ, బండి దత్తాద్రి, గంగాధరప్ప, లంక రాఘవులు, ఎస్ఎన్.రెడ్డి, వై. సాయన్న, దాదెమియా, దుర్గం నూతన్ కుమార్‌లున్నారు.

రెవెన్యూ రికార్డులను పరిశీలించిన తహసీల్దార్

లక్ష్మణచాంద: పార్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల రెవెన్యూ రికార్డులను తహసీల్దార్ జె. నారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులో గల వివరాలను సక్రమంగా నమోదు చేశారా, లేదా అనే విషయంపై పరిశీలించారు. రికార్డుల నిర్వాహణకు సంబంధించి సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్, వీఆర్వో నాగజ్యోతిలున్నారు.

వంట, మరుగుదొడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి

నిర్మల్ రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వంటగది, మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా ఎంపీడీవో గజ్జారాం అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లు, వంట శాలల గదులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీల పనులు చేసేవారు ముందుకొచ్చి ప్రతి ఒక్కరికీ పని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లక్ష్మారెడ్డి, మండల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛ భారత్

కడెం: మండల కేంద్రమైన కడెంలోని తహసీల్దార్, మండల పరిషత్, ఈజీఎస్ కార్యాలయం వద్ద శుక్రవారం అధికారులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యాలయాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్తా, చెదారంను తొలగించి చదును చేశారు. అనంతరం హరిత హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నర్సయ్య, ఎంపీడీవో విలాస్ కుమార్‌గౌడ్, యూడీసీ వెంకటేశ్, ఏపీవో శ్రావణ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అధికారులు

నేడు మండల నాయీ బ్రాహ్మణుల సమావేశం

దిలావర్‌పూర్: నాయిబ్రహ్మణ మండల స్థాయి సమావేశం శనివారం దిలావర్‌పూర్‌లో నిర్వహించనున్నట్లు మండల నాయీబ్రాహ్మణుల సంఘం వే కుల గంగాధర్ తెలిపారు. ఈ సమావేశంలో నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు పరిష్కారం కోసం చే యాల్సిన కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని నాయీబ్రాహ్మణులందరూ ఈ సమావేశంలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

9న జరిగే చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

నర్సాపూర్(జి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేఖ విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 9న నిర్వహించే చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ ఒక ప్రకటనలో శుక్రవారం కోరారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు కలిసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరు గారుస్తున్నాయన్నారు. అటవీ హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. అదే విధంగా ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయడం లేదని కోరుతూ తదితర డిమాండ్లతో చేపట్టే ఛలో పార్లమెంట్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ఆసుపత్రిని పరిశీలించిన మలేరియా అధికారి

సారంగాపూర్: మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా మలేరియా అధికారి అల్లాడి సురేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వ్యాధిగ్రస్తులకు సంబంధించిన వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబంధించిన దస్తావేజులను పరిశీలించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు అందించడంతో పాటు ఆసుపత్రిని శుభ్రంగా ఉంచడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అదే విధంగా గోపాల్‌పేట్ తండాను సందర్శించారు. తాండలో మురికి కాలువలను, తాగునీటి బావుల వద్దకు వెళ్లి పరిశీలించారు. గ్రామస్తులకు మలేరియా వంటి వ్యాధులు సోకకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తాండ వాసులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి ముత్తన్న, హెల్త్ సూపర్ వైజర్ కెయం గౌడ్, యంఎల్‌టీ గంగాధర్, ఫార్మాసిస్ట్ నర్సింహరెడ్డి, ఏఎన్ఎం ఉమారాణిలు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సురేష్

మద్యం తాగి వాహనాలు నడపరాదు

- సీఐ జాన్‌దివాకర్

నిర్మల్‌టౌన్: విద్యార్థులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పట్టణ సీఐ జాన్ దివాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జీఎస్ఆర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియయాలు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు త్రిపుల్ రైడింగ్ చేయవద్దన్నారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మేట్ ధరించాలన్నారు. ఈ కాలంలోని విద్యార్థులను ఐదు 'సి'లు చెడగొడుతున్నాయన్నారు. ఇందులో అవి ' సిగరేట్, సెల్, క్రికేట్, చాటింగ్, సినిమాలు అని వీటి ప్రభావంతో రాష్ డ్రైవింగ్ చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మేట్ ధరించాలన్నారు. హెల్మేట్ ప్రమాదాలు జరిగిన సమయంలో మన ప్రాణాలను రక్షిస్తుందన్నారు. సంబంధిత ధృవ పత్రాలను వెంట ఉంచు కోవాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా రోడ్డు నిమయాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయన్న, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ జాన్ దివాకర్

బ్రహ్మకుమారిలచే రక్షాబంధన్ వేడుకలు

నిర్మల్ కల్చరల్: రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రజాహిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయానికి చెందిన మహిళలు పోలీసులకు, రక్షాబంధనం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా ఇన్‌చార్జి సుజాత, విద్యాసాగర్, శ్రీనివాస్‌గౌడ్, జీవన్‌రావులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను కేసీఆర్ విమర్శించడం తగదు

కడెం: నేరేళ్ల బాధితులను పరామర్శించడానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సతీశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కడెంలోని నీటి పారుదల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన వి లేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ నియోజకవర్గంలో ఇసుక మాఫీయాను అడ్డుకున్న దళితులపై, బీసీలపై పోలీసులు ఇష్టారాజ్యంగా దాడి చేయడం సరికాదన్నారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్రి విమర్శించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో లేని వాళ్లకు ఆంధ్రా పార్టీలో పని చేసి వలస వచ్చిన వారికి టీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి పదవులు ఇచ్చారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు మధు, వాజిద్‌ఖాన్, నర్సారెడ్డి, మల్లేష్ యాదవ్, సత్యంచారి, గౌసోద్దిన్, రాజన్న, మల్లేష్‌లున్నారు.



మాట్లాడుతున్న సతీశ్ రెడ్డి

సేంద్రియ వ్యవసాయంతో రైతులకు మేలు

- నిర్మల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి

దిలావర్‌పూర్: సేంద్రియ వ్యవ సాయమే రైతులకు మేలు చేకూ ర్చుతుందని నిర్మల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సముందర్ పల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం కింద రైతులకు శుక్రవారం సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందన్నారు. మండల వ్యవసాయాధికారి స్రవంతి కృషి వికాస్ యోజన పథకంపై అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయో జనాలను వివరించారు. మండలంలో సముందర్‌పల్లిని కృషి వికాస్ యోజన పథకానికి ఎంపిక చేసినట్లు చెప్పారు. రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో కొంత భూమిని సేంద్రియ సాగుకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పీ రాజీ పటేల్, ఏఈవో లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, పలువురు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎంసీ ఛైర్మన్

బౌద్ధ మహాసభ మండల కార్యవర్గం ఎన్నిక

లోకేశ్వరం: మండల భారతీయ బౌద్ధ మహాసభ కార్యవర్గ సమావేశాన్ని మండలంలోని హావర్గ గ్రామంలోని జైభీం సంక్షేమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ ఇన్‌చార్జి రమేష్ బాబు వాగ్మారే ముఖ్యఅథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతీయ భౌద్ధ మహా సభ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కదం దిలీప్, ఉపాధ్యాక్షులుగా పిప్రి ముత్తన్న, జనరల్ సెక్రెటరీగా సుధర్శన్, సమత సైనిక్‌దల్ సెక్రటరిగా అర్ల నరేష్, కోశాధికారిగా రాజన్న, సంస్కృతి కార్యదర్శిగా ఎల్లన్న, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం మండలాద్యక్షుడు దిగంబర్, రమేష్, శ్రీరామ్‌లు, పోశెట్టి, మహేష్‌లున్నారు.

'వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

కుభీర్: గ్రామాల్లో ప్రతీ ఒక్కరు ఇంటింటా మరుగుదొడ్డిని నిర్మించుకునేల అవగాహన కల్పించాలని డీపీవో గంగాధర్ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంతో పాటు మండలంలోని పార్డి(బి) మాలేగాం గ్రామాలను ఆయన సందర్శించారు. మండల కేంద్రంలోని పశువైద్యశాల ప్రాంతంలో వర్షం కురిస్తే నడవలేని పరిస్థితి ఉందని పలువురు ఆయన దృష్టికి తేగా ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. మురికి కాలువను నూతనంగా నిర్మించి 150 మీటర్ల పొడవున సీసీ రోడ్డును నిర్మించేల చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డికి, స్థానిక సర్పంచ్ గోరేకర్ బాబుకు సూచించారు. గ్రామీణ మండలంలోని గ్రామాల్లో పరిశుభ్ర్యం లోపించకుండా మురికి కాలువల్లోని పూడికలను తొలగిస్తూ ఈగలు, దోమలు వ్యాప్తిం చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రమాల్లో బకాయిపడ్డ ఇంటి ట్యాక్స్‌లను వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా ఎంపీడీవో సాయిరాం, కుభీర్ ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్‌సింగ్, ప్రకాష్, తదితరులు ఉన్నారు.

అధైర్య పడొద్దు మేమున్నాం : ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా రూరల్: అధైర్య పడవద్దు, కష్టాలను అధిగమిస్తుండాలి, మీకు తోడు మేమున్నామని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఇటీవల మాటేగాం గ్రామానికి చెందిన పోగుల భోజన్న మృతి చెందడంతో ఆయన శుక్రవారం బాదిత కుటుంబీకులను పరామర్శించారు. భోజన్న కుమారులైన సంజీవ్, రాందాస్‌లతో మాట్లాడారు. మృతికి గల కారణాలు అడిగి తెలుకున్నారు. కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఉండాలన్నారు. సమస్యలు వస్తే తాము ఉన్నామని భరోసా ఇచ్చారు. ఈయన వెంట టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ముథోల్: మండలంలోని మచ్కల్ గ్రామంలో లక్ష్మిబాయి అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. అయితే మృతురాలి కుటుంబాన్ని ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మోహన్‌రావ్ పటేల్ పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని సరస్వతీ నగర్‌కు చెందిన పి.లక్ష్మీబాయి అనే వృద్దురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు నర్సాగౌడ్, సర్పంచ్ ఆత్మస్వరూప్ వృద్దురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.

విద్యార్థులను అభినందించిన సిబ్బంది

కుంటాల: మండలంలోని కల్లూర్ వాసవి హైస్కూల్‌లో చదువుతున్న షిందే విష్ణు, నాగేందర్‌గౌడ్ అనే విద్యార్థులు ఇటీవల హర్యాణాలో జరిగిన జాతీయస్థాయి ఆల్ ఇండియా ఈవెంట్స్ కారటే పోటీల్లో ప్రతిభ బంగారు పతకాలు సాధించగా వారిని శుక్రవారం వాసవి విద్యాసంస్థల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. షిందే విష్ణు వెంకూర్ గ్రామానికి చెందిన విద్యార్థి కాగా, నాగేందర్‌గౌడ్ ఓల గ్రామానికి చెందిన విద్యార్థి. జూలై 27, 28, 29, 30వ తేదీలలో జరిగిన ఈ పోటీలలో వారు బంగారు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు సాయిలు, శ్రీనివాస్, రాజ్‌కుమార్, శిక్షకులు సాయికృష్ణ, పీఈటీ సాయన్న, సిబ్బంది జానకి, హరిప్రసాద్‌లున్నారు.

ఆసుపత్రిలోని పాత సామగ్రి వేలంపాట

కుభీర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల పాత సమాగ్రిని శుక్రవారం ఎంపీపీ రాథోడ్ యోగిత, స్థానిక సర్పంచ్ గోరేకర్‌బాబుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఆసుపత్రిలో ప్రభుత్వం సరఫరా చేసిన బెడ్‌లు, ఫర్నిచర్, గత 20 సంవత్సరాలకు పైగా సరఫరా అయినవి కావడంతో పూర్తి స్థాయిలో చేడిపోయయి. కాగా వాటిని వెలంపాట నిర్వహించగ మండల కేంద్రానికి చెందిన పాషా అనే వ్యక్తి రూ. 17,500 వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో డొడర్న సర్పంచ్ రాథోడ్ శంకర్, ఎంపీటీసీ సభ్యులు బషీర్, మ్యాకల నర్సప్ప, శాంతాబాయి. వత్సలాబాయి నాగలింగం, మండల వైదాధికారి డా.శ్యాంకుమార్, తదితరులు ఉన్నారు.

'పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి'

భైంసా: విద్యార్థులు, వారి కుటుంబీకులు ఎదుర్కొంటున్న అర్థికపరమైన ఇబ్బందులను తొలగించేందుకు గాను వెంటనే పెండింగ్‌లోనున్న స్కాలర్‌షిప్ డబ్బులను, రీఎంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జవారే భీంరావ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంబంధిత విషయమై స్థానిక అర్‌డీవో కార్యాలయంలో వినతిపత్రం అందచేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సరియైన రీతిలో స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల అవ్వగా సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర సర్కార్ నిధులు విడుదల చేసామని పేర్కొంటున్న ఎక్కడ కూడా చెల్లింపులు జరుగడం లేదన్నారు. భైంసాలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహానికి, తానూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి స్వంత భవనాలు త్వరితగతిన నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహల్లో మెను ప్రకారం ఆహార పధార్థాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో యూనియన్ ఆద్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వెల్లడించారు. ఇందులో యూనియన్ జిల్లా, డివిజన్ ప్రతినిధులు భూషన్, రాహుల్,నిఖిల్, శంకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉపాధి బకాయిలు చెల్లించాలని ఆందోళన


ఉపాధి హామీ కూలీ బకాయిలు చెల్లించాలని బాబుల్‌గావ్ గ్రామస్థుల ఆందోళన

భైంసా: ఉపాధి పథకం నిర్వాహణాధికారులు అవలంభించిన నిర్లక్ష్యపూరిత ధోరణి విధానాల మూలంగా నిలిచిపోయిన ఆరు నెలల ఉపాధి హమీ కూలి వేతనాల చెల్లింపులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మండలంలోని బాబుల్‌గావ్ గ్రామ కూలీలు శుక్రవారం భైంసా ఆర్‌డీవో కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపట్టారు. మధ్యాహ్నం వేళలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా ప్రతినిధి జె.రాజు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎం.హరితల నేతృత్వంలో బాబల్‌గావ్ గ్రామ బాధిత కూలీలు స్థానిక విశ్రాంత భవనం ఆవరణ నుంచి నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ ర్యాలీగా ఆర్‌డీవో కార్యాలయానికి తరలించ్చారు. ప్రవేశమార్గం వద్ద కూలి వేతనాల బకాయిలు వెంటనే చేపట్టలంటూ నినాదాలు చేపడుతూ నిర్వాహణాధికారులకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం ఆర్‌డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా ప్రతినిధి జె.రాజు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎం.హరితలు బాబుల్‌గావ్ గ్రామానికి చెందిన కూలీలు ఏప్రిల్ మాసం నుంచి మండుటెండల్లో అవస్థలు పడుతూ ఆరు వారాల పాటు నిర్వహించిన కూలి వేతనాలు ఇంత వరకు చెల్లింపులు జరుగకపోవడం మూలంగా వారందరూ అర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండటం మూలంగా వ్యవసాయ రంగానికి సంబంధించి కూలీ పనులు లేక, ఉపాధి కూలి డబ్బులు అందక అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఉపాధి పనులు సైతం కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఈ విషయమై స్పందించి బకాయి వేతనాల చెల్లింపులు వెంటనే చేపట్టి వారందరికీ కొత్తగా పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వెల్లడించారు.

'లోటుపాట్ల సవరణ సమగ్ర సర్వే'

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాలలో గల రైతుల యొక్క పట్టా పాసుపుస్తకాలలో ఉన్నటువంటి లోటుపాట్లను సవరించేందుకే రైతు సర్వే నిర్వహించడం జరుగుతుందని వీఆర్‌వో అశోక్ అన్నారు. మండలంలోని కల్లూర్ గ్రామంలో శుక్రవారం ఆయన రైతుల ఇంటింటికి వెళ్ళి పట్టా పాసుపుస్తకాల వివరాలను, రైతుల భూముల వివరాలను సేకరించారు. ప్రతీ రైతు తమ పట్టా పాసుపుస్తకాలలో పొరపాట్లు ఉంటే ప్రస్తుతం సరిచేసుకోవాలని సూచించారు. ఈయన వెంట పలువురు రైతులు తదితరులు ఉన్నారు.


కల్లూర్‌లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న వీఆర్‌వో, సిబ్బంది

వైభవంగా వరలక్ష్మీ వ్రత పూజలు

భైంసా: పట్టణంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు వైభవోపేతంగా జరిగాయి. శ్రావణ మాసంలో భాగంగా స్థానిక శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, గోపాల్ కృష్ణ మందిర్, శిశుమందిర్ పాఠశాలల్లో వరలక్ష్మీ పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఇందులో బాగంగానే శుక్రవారం స్థానిక శిశుమందిర్ విద్యాసంస్థల్లో వరలక్ష్మీ అమ్మవారి చిత్రపటాన్ని శోభయమానంగా అలంకరించి వ్రతపూజలను చేపట్టారు. అలాగే ఆయా పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. రాత్రి శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది. పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలతో పలు ఆలయాలు కిటకిటలాడాయి.


కుంటాలలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ముథోల్: మండలకేంద్రం ముథోల్‌లోని శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 170 మంది మహిళలు వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు. హరీష్ పూజారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు నామాల భోజన్న, ప్రబంధకారి సభ్యులు శివనాథ్, సుదర్శన్, మానాజి, సతీష్, జేఏసీ కన్వీనర్ రోళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో మహిళలు శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని మహిళలు ఉదయాన్నే లేచి తమ ఇంటి పనులు తీర్చుకొని పలు రకాల పిండి వంటలు తయారుచేసి ప్రత్యేకంగా వరలక్ష్మీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి లక్ష్మీదేవికి నైవేద్యాలు సమర్పించి తమ ఇంటిల్లి పాది సుఖసంతోషాలతో ఉండాలని లక్ష్మీదేవిని వేడుకున్నారు.

● 'పూజలు ప్రశాంతతను ఇస్తాయి'

భైంసా రూరల్: పూజలు మానసిక ప్రశాంతతను ఇస్తాయని ఎంఈవో సదానందం అన్నారు. శుక్రవారం మండలంలోని మహాగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆయన అక్కడి విద్యార్థినీలు నిర్వహించిన వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు. విద్యార్థినులు వరలక్ష్మీ దేవత చిత్రపటానికి అలంకరించి పూజల చేశారు. దూపదీప నైవేధ్యాలు సమర్పించారు.

సేంద్రీయ ఎరువులతో అనేక లాభాలు : వ్యవసాయాధికారి

భైంసా రూరల్: వ్యవసాయంలో సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల అనేక లాభాలుంటాయని మండల వ్యవసాయ అధికారి రాంచంధర్‌రావ్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన కుంబీ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. సేంద్రీయ ఎరువులను పంటలకు వాడకం వల్ల భూసారం నసించకుండా భూమిలో పంటలకు పంటకు కావాల్సిన పోషకాలు అభివృద్ధి చెందుతాయన్నారు. దీంతో పంటలు ఆరోగ్యకరంగా ఎదుగుతాయని దిగుబడులు కూడా ఆశించిన స్థాయిలో వస్తాయని వివరించారు. అలాగే సేంద్రీయ సాగుతో పెట్టుబడులు తగ్గి ఆర్థికంగా సమస్యలు దూరమై తక్కుక పెట్టుబడులతో అధిక లాభాలు గడించవచ్చని అవగాహన కల్పించారు. సేంద్రీయ సాగు వల్ల వచ్చిన దిగుబడులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని రసాయన ఎరువుల వల్ల ఆరోగ్యానికి ఎన్నో అనర్థాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో తిరుపతి, సర్పంచ్ ఆనంద్‌రావ్, రైతులు ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏవో

ఇంటర్వ్యూ

వ్యర్థ పదార్థాల వినియోగానికి ప్రత్యేక చర్యలు


నరేందర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్, భైంసా

ఆంధ్రజ్యోతి: పట్టణ పరిధిలో పారిశుధ్య మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: పట్టణ పరిధిలో 23 వార్డులలో 30మంది రెగ్యూలర్ కార్మికులు, 69 మంది కాంట్రాక్టు కార్మికుల ద్వారా ప్రణాళికాబద్ధమైన విధానాలతో పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నాం. మురికి కాలువల్లోని పూడిక తొలగింపులు, చెత్తా చెదారం తొలగింపులు క్రమపద్ధతిలో నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పట్టణ పరిధిలో రోజు ఎంతమేర చెత్త సేకరణ జరుగుతోంది?

అధికారి: పట్టణంలో ప్రతీరోజు 27 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. 4 ట్రాక్టర్లు, ఎనిమిది ఆటోల ద్వారా నిత్యం చెత్త సేకరణ నిర్వహించి ఎగ్గాం, పార్డి(బి) రోడ్డు మార్గాల్లోని డంపింగ్ యార్డులకు తరలిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వ్యర్థాల వినియోగానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: పట్టణ పరిధిలో సేకరిస్తున్న చెత్త, వ్యర్థాల ద్వారా వర్మి కంపోస్టు తయారికి చర్యలు చేపడుతున్నాం. ఇప్పటికే వారం క్రితం న్యూఢిల్లీలో ప్రత్యేక శిక్షణ పొందాం. అక్కడ నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలుపరచే దిశగా ముందుకు సాగుతున్నాం.

- భైంసా

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.


మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.


కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస ్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.


మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆర్‌ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి

చెన్నూర్ ఎమ్మెల్యే ఓదెలు

మంచిర్యాల టౌన్ : ఆర్‌ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషిచేస్తానని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు హామీ ఇచ్చారు. తెలంగాణ ఆర్‌ఎంపీ, పీఎంపీల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీనివాసగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ప్రథమ మహాసభకు ఆయన హాజరై ప్రసంగించారు. ప్రతి మండల కేంద్రంలో ఆర్‌ఎంపీల సంక్షేమ భవనం నిర్మించేందుకు ప్రయత్నిస్తామన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో అసోసియేషన్ భవనానికి అనువైన స్థలం కేటాయిస్తామన్నారు.




మహాసభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ ఓదెలు, పాల్గొన్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు

సీఎం దృష్టికి సమస్యలు

మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ఆర్‌ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వపరంగా పారా మెడికల్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శిక్షణ కేంద్రాలను మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. రెండు జిల్లాలకు కనీసం ఒక సొసైటీ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తాము శాయ శక్తుల కృషి చేస్తామని, ప్రభుత్వం కూడా తమకు అండగా ఉండాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 40వేల మంది ఆర్‌ఎంపీ, పీఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తుండగా జిల్లాలో 1200 మంది ప్రజలతో మమేకమై ఉన్నారన్నారు.

సమైక్య రాష్ట్రంలో ఆర్‌ఎంపీలకు అన్యాయం

సమైక్య రాష్ట్రంలో ఆర్‌ఎంపీ, పీఎంపీలకు సరైన న్యాయం జరగ లేదన్నారు. ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తే వైద్య పరమైన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. గ్రామీణ మహిళలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే పురుడు పోసుకునేలా ప్రచారం నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా కేసీఆర్ కిట్టు పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల మహిళ లను డెలివరీల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పిస్తామన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మొండయ్య సభాధ్యక్షుడిగా వ్యవహరించిన ఈ సమావేశంలో మంచిర్యాల జడ్పీటీసీ రాచకొండ ఆశాలత, ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బాలరాజు, గౌరవ అధ్యక్షుడు పీ హనుమంతరావు, కో శాధికారి రాజాగౌడ్, గౌరవ సలహాదారు బీ వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి పీ రవీంద్రచారి, జిల్లా ప్రధానకార్యదర్శి బీ శ్రీనివాస్, ముఖ్య సలహాదారు ఎన్ ధనుంజయ, కుమ్రంభీం జిల్లా అధ్యక్షుడు అజయ్, మంచిర్యాల పట్టణ కమిటీ అధ్యక్షుడు చిప్పకుర్తి ఐలయ్య, ప్రధానకార్యదర్శి బీ వెంకటేష్ రెండు జిల్లాలకు చెందిన ఆర్‌ఎంపీ, పీఎంపీలు పాల్గొన్నారు.

లొద్దిగూడలో రక్త నమునాల సేకరణ

లింగాపూర్ : కుమరంభీం జిల్లా లింగాపూర్ మండలం లొద్దిగూడలో కిడ్నీ వ్యాధి బాధితులపై ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో 'తెలంగాణ ఉద్ధానం' అనే శీర్షికన వచ్చిన కథనానికి అన్ని శాఖల అధికారులు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం గ్రామంలో పర్యటించి కిడ్నీ వ్యాధికి గల మూలాలను కనుగొనేందుకు ప్రయత్నం చేశారు. తహసీల్దార్ బాబుసింగ్, తిర్యాణి మండల వైద్య సిబ్బంది గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిశీలంచారు. గ్రామస్థులు తాగే నీటి వనరులను బోరు బావులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో గ్రామంలో ప్రతి ఒక్కరి రక్త నమునాలు సేకరించారు. ఈ నమునాలతో వ్యాధి గల మూలాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ గ్రామంలో సేకరించిన నివేదికలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరి నుంచి రక్తనమునాలు, బరువు, ఎత్తు, ఆరోగ్య స్థితి అన్ని రకాల వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రకాష్, సర్పంచ్ సులోచన సంతోష్, గ్రామ నాయక్ మంగులాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


లొద్దిగూడలో గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

నేడు నిమ్స్ బృందం రాక...

శనివారం హైదరాబాద్ నుంచి నిమ్స్ ఆసుపత్రి వైద్య నిపుణుల బృందం లొద్దిగూడ గ్రామాన్ని సందర్శించనుంది. ఇందుకు సంబంధించి కుమరంభీం జిల్లా వైద్యాధికారి సుబ్బారాయుడు ఏర్పాట్లు చేస్తున్నారు.

రేపు టీయూటీఎఫ్ రాష్ట్ర విద్యాసదస్సు

మంచిర్యాల టౌన్ : టీయూటీఎఫ్ ఏడో ఆవిర్భావ దిన వేడుకలను పురస్కరించుకుని ఈనెల 6న రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర విద్యాసదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగంపెల్లి ప్రేంరావు, భన్న రవీందర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ సునితా మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. విద్యాసదస్సులో విద్యారంగానికి సంబంధించి చర్చ ఏర్పాటు చేస్తున్నందున జిల్లాలోని సంఘ శ్రేణులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కేసీఆర్ మాయల మరాఠి

- కేంద్రం అందించే నిధులు మింగేస్తున్నాడు
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పద్మారావ్

లక్షెట్టిపేట : ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాయల మరాఠి అని బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పద్మారావ్ విమర్శించారు. శుక్రవారం లక్షెట్టిపేట ఎస్ ఆర్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలు గా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. మోదీ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలందిస్తున్నారన్నారు. అవినీతి రహిత స్వచ్ఛపాలనను దేశంలోనే మొదిటిసారిగా అందిస్తున్న గొప్ప ప్రధానిగా అభివర్ణించారు. నీతి అయోగ్ ద్వారా రాష్ట్రాలకు నేరుగా నిధులను అందిస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం వాటిని దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి దమ్ము వుంటే కేంద్రం అందించే నిధుల లెక్కలు పైసాతో వివరిస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్షమందికి ఉద్యోగాలు కల్పిస్తానని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారో ఇప్పటికీ అయోమయంగా వుందన్నారు.


మాట్లాడుతున్న పద్మారావ్

కోట్లా రూపాయల నిధులు స్వాహా

డబుల్‌బెడ్ రూం, మిషన్‌భగీరథ, మిషన్‌కాకతీయ పథకాల పేరిట కోట్లాది రూపాయల సొమ్మును మింగేస్తున్నారన్నారు. పిల్లతల్లికి కేంద్రం ఆరువేల ఆర్థిక సాయం అందిస్తుంటే వాటికి కొంత సొమ్ము కలిపి కేసీఆర్ పథకంగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటున్నారు. త్వరలోనే బీజేపీ కారకర్తలు ప్రతి గ్రామం తిరిగి తెలంగాణ ప్రభుత్వం ఆయా గ్రామాలకు ఎన్ని నిధులిచ్చిందో, ఎంత అభివృద్ధి చేసిందో లెక్కలతో సహా బయటకు తీస్తామన్నారు. కేసీఆర్ అవినీతి బాగోతంపై ప్రధాని మోదీ ఏదో రోజు కన్నెర్ర జేయడం తథ్యమన్నారు. ఆ రోజు కేసీఆర్ అసలురంగు బయటకు వస్తుందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి రాజ మొగిలిగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నారాజ్‌సిసోడియా, అర్మల్ల పోశం, కొయ్యాల ఏమాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్‌గౌడ్, అందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కేశవరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బొప్పుసతీష్, పట్టణ అధ్యక్షుడు నరేశ్‌చంద్‌జైన్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు నీడలో కొలాం ఆశ్రమ పాఠశాల

■ సమస్యలతో విద్యార్థుల సావాసం ■ మెనూ సరిగ్గా లేదంటూ బాలల ఆవేదన ■ ఒకే లైటు కింద 200 మంది విద్యార్థుల చదువులు

ఆదిలాబాద్ టౌన్: ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా నిరుపేద గిరిజన విద్యార్థుల విద్యా భ్యాసం కోసం కోట్లు ఖర్చు చేసిన కోలాం ఆశ్రమ పాఠశాలలో సౌకర్యాలు లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో విద్యార్థులు ఇబ్బందుల్లోనే చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా శాఖ అధికారులు ఉండే నివాసాలకు కూతవేటు దూరంలో ఉన్న కొలాం ఆశ్రమ పాఠశాల నిర్లక్ష్యం నీడన కొనసాగుతోంది. పట్టించుకునే వారు లేక గిరిజన విద్యార్థులు తీవ్రఇబ్బందుల పాలవుతున్నారు. ఆహార ధాన్యాలు అన్నీ ఉన్నా గుట్టుచప్పుడు కాకుండా బయటకు సరఫరా కావడంతో విద్యార్థులకు అరకొర భోజనమే దిక్కవుతోంది. ఈ విషయం విద్యార్థులకు తెలిసిన బయటకు చెబితే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తమను దండిస్తారన్న భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం స్టడీ అవర్స్ ఒకే లైటు కింద సుమారు 200 మంది విద్యార్థులు దోమలతో సావాసం చేస్తూనే చదువుకుంటున్నా పట్టించుకునే వారు లేరని వాపోతున్నారు. ఈ విషయం విద్యార్థి సంఘాల నాయకులతో అధికారుల దృష్టికి సమస్యలు వెల్లడంతో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి రెవెన్యూ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. దీనిలో భాగంగా ప్రతీ తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థుల వద్దకు వెళ్లి సమస్యలు, సౌకర్యాలు, మెనూ గురించి అడిగితెలుసుకున్నారు. ముందుగా ప్రధానోపాధ్యాయుడు దండిస్తాడేమోనని భయపడినప్పటికీ అధికారులు ప్రేమగా సమస్యలను అడుగడంతో విద్యార్థులు తమకు మెనూ సరిగ్గాలేదని, ఉడకని అన్నం, పప్పు పెడుతున్నారని చెప్పడంతో అధికారుల కళ్లలో నీళ్లు తిరిగాయి. ఇన్ని సమస్యలున్నా నిరుపేద విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు అందించే భోజన వస్తువులను, సరుకులను పరిశీలించారు. రికార్డులను సైతం తనిఖీ చేసి విద్యార్థులకు సరైన విధంగా మెను పెట్టడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు కొంత మంది విద్యార్థులు తరగతి గదిలో మరికొంత మంది విద్యార్థులు చీకటిలో దోమలు కుడుతున్నా చదువుకునే వద్దనే నిద్రపోవడం అందరిని కలిసివేసింది. ఇప్పటికైన తీరు మార్చుకొని విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించకపోతే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సంబంధిత అధికారులు హెచ్చరించారు. ఇందులో ఆదిలాబాద్ తహసీల్దార్ ఈస్టర్ వర్ణ, డీటీలు సాయి మహేష్, మహేష్, వీఆర్వోలు, తదితరులున్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు


ఒకే లైటు కింద చదువుకుంటున్న విద్యార్థులు


పాఠశాల ఆవరణలో చదువుకునే చోటనే నిద్రపోతున్నారిలా..


విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చీకట్లో ఉన్న మరుగుదొడ్లు

బాసరలో భక్తుల సందడి

బాసర: నిర్మల్ జిల్లా బాసర సరస్వతీ అమ్మవారి క్షేత్రం శుక్రవారం భక్తులతో సందడిగా కనిపించింది. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. మొదట భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం కోసం భక్తులు క్యూ లైన్‌లలో గంట సేపు వేచి చూడాల్సి వచ్చింది.


పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు


నీటి విడుదలను నిలిపివేసిన దృశ్యం

కడెం ఆయకట్టుకు నీటిసరఫరా నిలిపివేత

కడెం: కడెం ప్రాజెక్టు ఆయకట్టుకు ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి సరఫరాను నిలిపివేసినట్లు ప్రాజెక్టు జేఈ శ్రీనాథ్ తెలిపారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 700 అడుగులకు గానూ ప్రస్తుతం 687.300 అడుగుల నీటిమట్టం ఉంది. ఆయకట్టు కింద నార్లు పోసుకొని వరినాట్లు వేసేందుకు నీటిని సరఫరా చేసి శుక్రవారం నిలిపి వేశామని, గత కొన్ని రోజులుగా వర్షాలు లేక ప్రాజెక్టులో నీటిమట్టం పెరగడం లేదన్నారు. ఉన్నతాధికారులతో సమావేశమై నీటిని విడుదల చేస్తామని తెలిపారు.


పెంబిలో ఎండిపోతున్న మొక్కజొన్న పంట

ఆశలు.. పాతాళంలోకి!

◆ వారం రోజులే.. డెడ్ లైన్
◆ వర్షాలు కురియకుంటే ఇక అంతే సంగతి
◆ గణనీయంగా పడిపోయిన భూగర్భ జలమట్టం
◆ గతం కన్నా మీటర్ లోతులోకి..

నిర్మల్ జిల్లాను వర్షాభావం ఆలుముకుంది. ఇక్కడి ప్రజల ఆశలు పాతాళంలోకి జారుకుంటున్నాయి. వర్షకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సరియైన వర్షం లేక అంతటా నీటి కటకట మొదలైంది. క్రమక్రమంగా భూగర్భ జలం అడుగంటిపోతుండడం ఆందోళన రేకెత్తిస్తోంది. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం ఒక మీటర్ లోతుకి భూగర్భజల మట్టం తగ్గిపోయింది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా వర్షపాతం గతం కన్నా 32శాతం తగ్గింది. జిల్లాలోని 19 మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కాగా తానూర్ మండలంలోని పరిస్థితి రోజురోజుకు మరింత దిగజారుతోంది. ఇక్కడ భూగర్భ జలమట్టం కనిష్ట స్థాయికి చేరుకోవడం గమనార్హం. గత మూడు నెలల నుంచి భూగర్భ జల వినియోగం పెరిగిపోవడం, వర్షాలు పడకపోవడంతో బోరు బావులు విలవిల్లాడుతున్నాయి. బోరు బావుల కింద సాగవుతున్న పంటలకు సైతం ప్రస్తుతం ప్రమాదం ముంచుకొచ్చింది. ప్రతియేటా లెక్కల ప్రకారం ఇప్పటికే మూడు అడుగుల వరకు భూగర్భ జలం పెరగాల్సి ఉంటుందని భూగర్భ జల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. దీనికి తోడుగా వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎక్కడ కూడా చెరువులు, ప్రాజెక్టుల రిజర్వాయర్‌లోకి వరద నీరు కనీస స్థాయిలో కూడా చేరలేదు. గతంలో కురిసిన వర్షాల కారణంగా నిల్వ ఉన్న నీరే ఇప్పటి వరకు ఉపయోగపడుతుంది. అయితే క్రమక్రమంగా ఈ చెరువులు, ప్రాజెక్టులో కూడా నీటి మట్టాలు గణనీయంగా పడిపోయాయి. చాలా చోట్ల చెరువులు ఎండిపోయి బోసిగా కనిపిస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మరో వారం రోజుల్లోగా వర్షాలు ఒక మోస్తారుగా అయినా కురవనట్లయితే ఇక కరువు కరాళ నృత్యం మొదలవుతోందంటున్నారు. సాగు నీటికే కాదు.. తాగునీటితో పాటు మనుషులతో పాటు పశువులు సైతం తల్లడిల్లిపోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతాయంటున్నారు.

● డెడ్ లైన్ వారం రోజులే..

మరో వారం రోజుల్లోగా వర్షాలు కురియనట్లయితే పరిస్థితి మరింత ఆందోళనకు దారి తీయవచ్చంటున్నారు. ఈ డెడ్ లైన్ స్వయంగా భూగర్భ జల శాఖతో పాటు రెవెన్యూ శాఖ సైతం అంగీకరిస్తున్నాయి. భూమి లోపలి నీటి శాతాన్ని ఎప్పటికప్పుడు లెక్కించి పరిస్థితులను వివరించే భూగర్భ జల శాఖ ప్రస్తుతం పతనమవుతున్న నీటి మట్టాన్ని చూసి నివ్వెరపోతోంది. గతంలో ఎప్పుడు కూడా ఇలాంటి పరిస్థితి తలెత్తలేదంటున్నారు. ఈసారి మొదట రెండుసార్లు భారీ వర్షం కురిసి అందరినీ మురిపించింది. ఈ వర్షాలను చూసి మురిసిపోయిన రైతులు మరింతగా దిగుబడులపై ఆశలు పెంచుకున్నారు. అయితే క్రమంగా వారి ఆశలన్నీ ఆవిరవుతున్నాయి. మరో ఏడు, ఎనిమిది రోజుల్లోగా భారీ వర్షాలు కురవనట్లయితే పరిస్థితి చేయి దాటిపోవడం ఖాయమంటున్నారు.

● ఆందోళన రేకెత్తిస్తున్న జలమట్టం

గణనీయంగా భూగర్భ జలం అడుగంటిపోతుండడం ఆందోళన రేకెత్తిస్తోంది. గత సంవత్సరం మే నెలతో పోలిస్తే ఈ సారి కేవలం ఒక అడుగు మాత్రమే నీటిమట్టం పెరిగింది. కనీసం గత లెక్కలతో పోలిస్తే మూడు అడుగుల వరకైనా నీటి మట్టం పెరగాల్సి ఉంది. గత జూలైలో జిల్లావ్యాప్తంగా నీటి మట్టం శాతం 10.41 ఎంబీజీఎల్‌గా ఉండగా ఈ సంవత్సరం జూలై వరకు 10.93 ఎంబీజీఎల్ వరకు పడిపోయింది. ఈ నీటిమట్టం పరిమాణం రోజురోజుకు తగ్గిపోవడంతో భూగర్భ జలాలు ఇక అందకుండా పోతున్నాయి. మరో వారం, పది రోజుల్లో కుండపోత వర్షాలు కురియనట్లయితే ఇక జిల్లాపై కరువు ఛాయలు కమ్ముకున్నట్లేనంటున్నారు.

● ప్రమాదపుటంచుల్లో తానూర్ మండలం

మిగతా మండలాల కన్నా తానూర్ మండల పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారుతుండడం ఆందోళన రేకేత్తిస్తోంది. ఈ మండలంలో భూగర్భ జలం అడుగంటిపోయింది. ప్రతియేటా ఈ మండలంలో భూగర్భ జలాల మట్టం పెరగకపోతుండడం ఇక్కడి భూ భౌతిక పరిస్థితికి సాక్ష్యంగా నిలుస్తోంది. అయితే ఈ వర్షాలు జాడలేకుండా పోవడంతో తానూర్ మండలంలోని భూగర్భ జలాలు పాతళంలోకి జారుకున్నాయి. 2016 జూలైలో నీటిమట్టం 3.89 ఎంబీజీఎల్‌గా ఉండగా ప్రస్తుతం 22.91 ఎంబీజీఎల్‌గా నమోదైంది. ఇంత భారీ వ్యత్యాసం ఉండడంతో రాబోయే రోజులను తలుచుకొని తానూర్ మండల వాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

● **పరిస్థితి ఆందోళనకరమే.. : శ్రీనివాస్‌రావు, డిప్యూటీ డైరెక్టర్, భూగర్భ జల శాఖ, నిర్మల్**



వర్షాలు కురువకపోవడంతో భూగర్భ జలాలు క్రమంగా అడుగంటిపోతున్నాయి. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు ఇలానే కొనసాగితే ప్రమాదమే.. వర్షాలపైనే భూగర్భ జలాలు ఆధారపడి ఉంటాయి. వర్షాలు లేక ప్రస్తుత పరిస్థితులు పంటలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

● దయనీయంగా పంటల పరిస్థితి

జిల్లాలోని 19 మండలాల్లో పంటల పరిస్థితి ప్రమాదపుటంచులకు చేరుకుంటుంది. పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, తదితర పంటలతో పాటు కూరగాయాల పంటలకు సైతం పూర్తిస్థాయిలో నీరందడం లేదు. వర్షాలు కురువకపోయినప్పటికీ బోరు బావులను నమ్ముకొని చాలా మంది రైతులు సాగును సాగిస్తున్నారు. ప్రస్తుతం బోరు బావుల్లో కూడా నీరు అడుగంటిపోవడంతో ఈ నీటిపై ఆధారపడ్డ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందంటున్నారు.

● కళావిహీనంగా ప్రాజెక్టులు

ప్రతీ సంవత్సరం ఇప్పటికే భారీ వర్షాల కారణంగా చెరువులు, ప్రాజెక్టుల రిజర్వాయర్‌లు నీటితో నిండిపోయి కళకళలాడేవి. ఈ సారి మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఎస్సారెస్పీతో పాటు స్వర్ణ, గడ్డెన్న వాగు ప్రాజెక్టులో క్రమంగా నీటిమట్టం కనిష్ట స్థాయికి పడిపోతుంది. ఈ ప్రాజెక్టుల నుంచి తాగునీటి అవసరాలకు సైతం నీరందే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు.

● కనిపించని ప్రత్యామ్నాయం

వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు పడిపోతుండడం, పంటలు ఎండిపోతుండడంతో సంబంధిత యంత్రాంగం మాత్రం ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలున్నాయి. యంత్రాంగం సైతం వర్షంపై ఇంకా ఆశలు పెట్టుకుంటూ ఎదురు చూపులకే పరిమితమవుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

(- ఆంధ్రజ్యోతి, నిర్మల్)

ఏరియా ఆసుపత్రి అద్దె బాగోతాలపై ఆందోళన

◆ బకాయిల వసూలుకు ప్రజా, విద్యార్థి సంఘాల డిమాండ్ ◆ నిబంధనల ప్రకారం వెంటనే టెండర్ల నిర్వహణకు పట్టు

భైంసా: పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వాణిజ్య సముదాయంలో అక్రమాలపై శుక్రవారం పలు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కాంగ్రెస్ ప్రతినిధులు ఆందోళన చేపట్టారు. అద్దెదారుల నుంచి కిరాయిలతో పాటు వడ్డీ బకాయిలన్నింటినీ పూర్తిస్థాయిలో వసూళ్లు చేపట్టి టెండర్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్తగా టెండర్ల ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆర్‌డీవో, ఏరియా ఆసుపత్రి కార్యాలయాల్లో సంబంధిత విషయాల్లో వినతి పత్రాలను అందచేశారు.

అంతకుముందు.. ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఆయా పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనం నుంచి ర్యాలీగా ఆర్‌డీవో కార్యాలయానికి తరలివెళ్లారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులు అందజేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి ప్రదర్శనలు నిర్వహిస్తూ ఏరియా ఆసుపత్రికి చేరుకొని సూపరింటెండెంట్ డా.కాశీనాథ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ అధికార, సలహా సంఘం కమిటీ సభ్యులు అనుసరిస్తున్న లోపాయికారి విధానాల మూలంగానే ఏరియా ఆసుపత్రి వాణిజ్య సముదాయ దుకాణలకు సంబంధించిన అద్దె పర్వంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ఎలాంటి మాఫీలకు అవకాశం లేకుండా దుకాణాలకు సంబంధించిన అద్దె బకాయిలు, వడ్డీ బకాయిలను వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో టెండర్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం అద్దె గడువు ముగిసిన దృష్ట్యా వెంటనే కొత్తగా బహిరంగ వేలం పాటలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బకాయిలు పెండింగ్‌లో పడటానికి గల కారణాలు, వడ్డీ మాఫీలకు సంబంధించి చోటు చేసుకున్న అక్రమ వసూళ్ల పర్వాలపై విచారణ జరుపాలన్నారు. లోపాలకు బాధ్యులైన అధికార, సలహా సంఘం కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికార యంత్రాంగం తగు రీతిలో స్పందించని పక్షంలో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి గోప సాయినాథ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా ప్రతినిధి రాజు, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎం.హరిత, బీసీ సంఘాల జిల్లా ప్రతినిధి సుంకెట మహేష్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రతినిధి చాకేటి లస్మన్న, విశ్వ బ్రహ్మణ సంఘం జిల్లా ప్రతినిధి రామకృష్ణ, నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు శంకర్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్‌బీ, టీఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు ఆకాష్, జవారే భీంరావ్, జవారే రాహుల్, షేక్ అంజాద్, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధి రాజు, కోతల్‌గావ్ ఎంపీటీసీ సభ్యుడు సుదీప్, తదితరులు పాల్గొన్నారు.

● చెల్లింపులు చేపట్టిన అద్దెదారులు

ఏరియా ఆసుపత్రి వాణిజ్య సముదాయంలోని అద్దెదారులు 'ఆంధ్రజ్యోతి' మినీలో గురువారం కథనం ప్రచురితమైన నేపథ్యంలో చెల్లింపుల పర్వానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా 1వ నెం. దుకాణపు అద్దెదారుడు రూ.1,11,300, రెండో నెం. దుకాణపు అద్దెదారుడు రూ.1,26,938, మూడో నెం. దుకాణపు అద్దెదారుడు రూ.47,144లను ఏరియా ఆసుపత్రి కార్యాలయంలో చెల్లింపులు చేశారు.



నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న ఆయా సంఘాల ప్రతినిధులు



సూపరింటెండెంట్ డా.కాశీనాథ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తూ..



తహసీల్దార్ కార్యాలయంలో దస్తావేజులను తనిఖీ చేస్తున్న జేసీ

రెవెన్యూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : జేసీ

● సర్వే విషయమై అధికారులపై ఆగ్రహం

సారంగాపూర్: రెవెన్యూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జేసీ శివలింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రైతుల సమగ్ర సర్వేపై అడిగి తెలుసుకున్నారు. సర్వే చేపట్టి పదిరోజులు గడుస్తున్నప్పటికీ గ్రామాలలో ఏ ఒక్కటికూడా పూర్తి కాలేదని తహసీల్దార్ శ్యాంసుందర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర సర్వేపై అధికారుల పర్యావేక్షణ కరువైందని వారిపై మండిపడ్డారు. అంతేకాకుండా పనిలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఇంటికి వెళ్లి పహనీలో ఉన్న పట్టెదారు పుస్తకంలో ఉన్న సర్వే నెంబర్లు భూమి విస్తరణ, తండ్రిపేరు, కాస్తుదారు పేరు సక్రమంగా ఉందా, లేకుంటే సరిచేసి పట్టాదారు సంతకం చేసిన తర్వాత ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని తెలిపారు. ఇప్పటి వరకు సరిచేసిన వాటిని ఆయన పరిశీలించారు. ఎలాంటి పోరపాట్లు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆనంతరం ధని గ్రామములో పట్టామార్పిడిపై వివాహదంపై ఆయన ఆరాతీశారు. వెంటనే తహసీల్దార్ శ్యాంసుందర్‌కు సమస్యను పరిష్కారం చేయాలని తెలిపారు. ఈయన వెంట ఆర్డీవో ప్రసునాంబ ఉన్నారు.

స్వర్గధామాల అభివృద్ధికి కృషి : డీఆర్‌డీవో

కుంటాల: జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామాలలో స్వర్గధామాల అభివృద్ధికి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రత్యేక నిధులను కేటాయించి అభివృద్ధిపరచనున్నట్లు డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రం కుంటాలలో స్వర్గధామం (శ్మశానవాటిక) అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 10లక్షల వ్యయంతో అభివృద్ధి చేపట్టనున్నారు. ఇందులో స్నానపు గదులు, గద్దె, బోరుబావి ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. నిర్మల్ జిల్లాలో 156 స్వర్గధామాల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయన్నారు. హరితహారం పథకంలో భాగంగా జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ఉందన్నారు. ఇప్పటి వరకు 23 లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. నాటిన ప్రతీ మొక్కను ఉపాధి హామీ సిబ్బందితో పాటు కాపాడే బాధ్యత అందరిదన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ జిల్లా ప్రత్యేక అధికారి దేవేందర్‌రెడ్డి, ఏంపీడీవో శ్రీనివాస్‌రావు, సర్పంచ్ అప్క గజ్జారాం యాదవ్, ఎంపీటీసీ సమత, ఉప సర్పంచ్ దత్తు, ఈసీ సతీష్, సీఏ కృష్ణ, గంగన్న, చంద్రశేఖర్, వార్డు సభ్యులు గజేందర్, స్థానిక నాయకులు మహేష్, సభ్యులు గజేందర్, వెంకట్‌రావులు ఉన్నారు.



భూమిపూజ చేస్తున్న డీఆర్‌డీవో

కేంద్ర పథకాలతో బీజేపీకి ఆదరణ : జిల్లా అధ్యక్షురాలు

భైంసా: ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సత్ఫలితాలను ఇస్తుండటం మూలంగా బీజేపీ పార్టీకి జిల్లాలో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పి.రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మోదీ సర్కార్ అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజానీకం బీజేపీ వైపు దృష్టి సారించారని వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల భైంసాలోని పలు పార్టీలకు చెందిన ముస్లిం యువకులు బీజేపీలో చేరారని గుర్తు చేశారు. ఎక్కడికి వెళ్లిన పార్టీలో చేరేవారికి సంఖ్య ఇంతకింతకి పెరుగుతోందన్నారు. రానున్న ఆదివారం భైంసా పట్టణానికి చెందిన హిందూవాహిని జిల్లా ప్రతినిధి గాలి రవి, కుభీర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు గంగాధర్‌తో పాటు తానూర్ మండలంలోని బోసి, హంగిర్గా, కుభీర్ మండలంలోని హల్దాల తో పాటు నియోజక వర్గ పరిధిలోని పలు మండలాల్లోని వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు బీజేపీలో చేరనున్నారని వివరించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు తాడేవార్ సాయినాథ్, దయనంద్ సూర్య, బోయికర్ మారుతి, నిజాం వేణుగోపాల్,టి. శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా గురుకుల పాఠశాల నిర్వహణ

❖ అమలుకు నోచుకోని మెనూ ❖ విద్యార్థులకు అందని పౌష్టిక ఆహారం ❖ తనిఖీ చేసిన ప్రజాప్రతినిధులు

కుభీర్: గ్రామీణ ప్రాంతాలకు చెందిన వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యాతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ గురుకుల పాఠశాలలను ప్రారంభించింది. అయితే కుభీర్ గురుకుల పాఠశాలలో సంబంధిత అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. శుక్రవారం ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు మామయ్య, డోడర్న సర్పంచ్ రాథోడ్ శంకర్, సర్పంచ్ గోరేకర్ బాబుతో పాటు మండల ఎంపీటీసీ సభ్మలు బీసీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించగా వారి వివరాలు సక్రమంగా లేకపోవడంతో వెంకటాచలం అనే అధ్యాపకుడు రెండు రోజుల పాటు గురుకులానికి హాజరుకాక పోయిన వివరాలను నమోదు చేయలేదు. ఈ విషయమై వారు ప్రిన్సిపాల్ శంకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు సంబంధించి వివరాలను అడిగితే పొంతనలేని సమాధానాలు చెబుతు దాటవేసే ప్రయత్నం చేశారు. మధ్యాహ్న 1.20 గంటలకు విద్యార్థులకు భోజనం అందిచాల్సి ఉండగా రెండు దాటిన భోజనం అందించకపోవడంతో విద్యార్థులు ఆకలితో అలమటించారు. మధ్మాహ్నం మెనూ ప్రకారం ఆకు కూరతో కూడిన పప్పు కూరగాయలు, రసం, ఉడికించిన గుడ్డు, పెరుగు అందించాలి. కానీ, ఈవేమి లేకుండా అన్న, పలుచని పప్పు మాత్రమే వండారు. ప్రజాప్రతినిధుల పాఠశాలకు ఒంటి గంటకు వచ్చిన విషయాన్ని గమనించిన నిర్వాహకులు 1.25 గంటలకు బీరకాయను వండడం ప్రారంభించారు. భోజనాన్ని పరిశీలించిన ప్రజాప్రతినిధులు ఎంతమంది విద్యార్థులకు ఈ భోజనం వడ్డిస్తారని ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించగా 198మంది విద్యార్థులకు 5కేజీల బీరకాయ కూర ఎలా సరిపోతుందన్నారు. మెనూ పాటించకుండా రికార్డులలో పాటించినట్లు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సిన వివరాలను ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. తల్లిదండ్రులను వదిలి విద్యను అభ్యసించాలని గురుకుల పాఠశాలలో చేరిన విద్యార్థుల పట్ల నిర్వాహకులు కఠినంగా వ్యవహరిస్తూ దుర్భాషలాడడంతో కడెం మండల ప్రాంతానికి చెందిన ఇద్దరు విద్యార్థులు హాస్టల్ భవనం పైనుంచి దూకి వెళ్లిపోయారని, వారికి ఏమైనా జరిగితే బాధ్యులు ఎవరని వారు మండిపడ్డారు. అలా వెళ్లిన విద్యార్థులను పాఠశాల నుంచి టీసీ ఇచ్చి ఎందుకు పంపించారని, గురుకులం నిర్వహణ లోపంతోనే వారు వెళ్లిపోతే వారికి టీసీ ఇచ్చి ఇంటికి పంపించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇక్కడి విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఇందులో ఎంపీటీసీ సభ్యులు బషీర్, శాంతాబాయి నర్సప్ప, వత్సలబాయి, నాగలింగం, తదితరులు ఉన్నారు.



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు



సమయానికి భోజనం వండలేదంటూ నాయకుల ఆగ్రహం

కమ్ముకుంటున్న కరువు మేఘాలు



తడి ఆరిన మడి

- పత్తాలేని వర్షాలు
- మండుతున్న ఎండలకు వాడుతున్న పంటలు
- కాపాడుకునేందుకు అన్నదాతల పాట్లు

ఆదిలాబాద్ జిల్లా

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

ఖరీఫ్ ప్రారంభంలో మురిపించిన వరుణుడు ఆ తర్వాత పత్తా లేకుండా పోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. దీంతో అన్నదాతలకు కంటి మీద కునుకు కరువైంది. జిల్లాలో ఈసారి 1,92,208 ఎకరాల్లో పత్తి, సోయా, కంది, ఇతర చిరు ధాన్యాలు సాగుచేశారు. రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో 35డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో తేమలేని ఎర్రనేలల్లో పంటలు ఎండిపోతు న్నాయి. జూన్, జూలై మాసాల్లో జిల్లా సాధారణ వర్షపాతం 494.7 మిల్లీ మీటర్లు కాగా, ఆగస్టు 3 వరకు 461.5 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. అడపాదడపా తుంపర్లు పడుతున్నా ప్రయోజనం కనిపించడం లేదు. పలుచోట్ల



వాడిపోతున్న పత్తి పంటను చూపుతున్న ఈ రైతు పేరు జంగ్రే గంగారాం. ఈయనది తలమడుగు మండలం కజ్జర్ల గ్రామం. తన సొంత భూమి 6 ఎకరాలతో పాటు కౌలుకు తీసుకున్న నాలుగు ఎకరాల్లో పత్తిసాగుచేస్తున్నాడు. కొద్దిరోజులుగా చినుకు జాడలేకపోవడంతో కంటి మీద కునుకు కరువైంది. ఎండిపోతున్న పంటను కాపాడుకునేందకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాడు. బోరు బావి ఉన్నా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఆయిల్ ఇంజన్‌తోనే పంటకు నీరందించే ప్రయత్నం చేస్తున్నాడు. ఎంత చేసినా వర్షం పడకుంటే చేతికొచ్చిన పంట నాశనమవుతుందనీ, తద్వారా అప్పుల భారం మీదపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

అధికంగా 1157 మిల్లిమీటర్ల సాధారణ వర్షపాతం జిల్లాలో నమోదవుతుంది. గతేడాది 1272మిల్లీమీటర్లు నమోదుకాగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 461 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాలు లేక పత్తి, సోయా, కంది పంటల ఎదుగుదల ఆగిపోయింది. దీనికి తోడు పత్తి పూత రాలుతున్నది. అక్కడక్కడా బోరుబావుల కింద వరి సాగుచేస్తుండగా, సరిపడా నీరులేక బీటలువారుతున్నాయి. ఇవే పరిస్థితులు వారం పాటు కొనసాగితే పంటలు చేతికిరావడం కష్టమై, జిల్లా రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది.

కాలం గిట్లయితే బతుకుడే కష్టం

- పాముల రాములు (కజ్జర్ల గ్రామం, తలమడుగు మండలం)



గతేడాది అధిక వర్షాలతో పంట నష్ట పోయాం. ఈ యేడు వానలు లేక అలమటిస్తున్నాం. మొదట్లో వర్షాలు పడడంతో పత్తి సాగుచేశాం. పది రోజుల నుంచి జాడలేకుండా పోయాయి. దీంతో ఏపుగా పెరిగిన పత్తి ఇప్పుడు వాడుముఖం వేస్తున్నది. కాలం గిట్లయితే బతకడమే కష్టం.

వారంరోజులు పడకుంటే కష్టమే

- జంగ్రే గంగారాం (కజ్జర్ల గ్రామం, తలమడుగు మండలం)



ఇప్పటికే వర్షాలు లేక పత్తి ఎదుగుదల నిలిచిపోయింది. పూత, కాత రాలిపోతున్నది. మరోవారం పాటు వర్షం పడకుంటే పంటలను వదులు కోవాల్సి వస్తుంది. నల్ల రేగడి భూముల్లో కొంత బాగానే కనిపిస్తున్నా, ఎర్ర నేలల్లో ఎండుముఖం పడుతున్నాయి. నీటి వసతి లేక చేతికొచ్చిన పంటను కాపాడుకోలేకపోతున్నా

పంటల ఎండుముఖం

- పత్తాలేని వర్షాలు
- మండుతున్న ఎండలకు వాడుతున్న పంటలు
- కాపాడుకునేందుకు అన్నదాతల పాట్లు

మంచిర్యాల జిల్లా

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

మంచిర్యాల జిల్లాలో కరువుఛాయలు కనిపిస్తున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ ఎండిపోతున్నాయి. జూన్ 1 నుంచి ఆగస్టు 3 వరకు సాధారణ వర్షపాతం 552.8 మిల్లీమీటర్లు కాగా, కేవలం 341.9మిల్లీమీటర్లు నమోదైంది. 210.9 మిల్లీమీటర్ల లోటు వర్షపాతం(-38శాతం) నెలకొన్నది. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి చుక్క వరదనీరు చేరలేదు. దీంతో ఆయకట్టు



నిండని ర్యాలీవాగు ప్రాజెక్ట్

భూములు సాగుకునోచలేదు. జిల్లాకేంద్రం సమీపంలోని హాజీపూర్ మండలం ర్యాలీవాగు ప్రాజెక్టు కింద 6 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, కాలువ వసతి ఉన్న 3 వేల ఎకరాల్లో సాగయ్యే పరిస్థితి ఉంది. ఆ భూములూ బీళ్లుగానే దర్శనమిస్తున్నాయి.

ఇదే మండలం వేంపల్లి గ్రామంలోని కండివాగు చెరువు కింద 150 ఎకరాల ఆయకట్టు ఉండగా, చుక్కానీరు లేక ఒక్క ఎకరా కూడా సాగుకు నోచుకోలేదు. ఎల్లంపల్లిలోకి వరద నీరు రాక, దండేపల్లి మండలంలోని గూడెం ఎత్తిపోతల ద్వారా నీరు విడుదల చేసే పరిస్థితి లేకపోవడంతో దీని కింద సాగయ్యే 3వేల ఎకరాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మొదటి విడత కడెం నీరు విడుదల చేయగా, నార్లు పోసుకున్న రైతులు, తాజా పరిస్థితుల నేపథ్యంలో నాట్లు వేసేందుకు ముందుకురావడం లేదు. గడ్‌పూర్‌లోని ర్యాలీ చెరువు, చెన్నూర్ మండల కేంద్రంలోని పెద్దచెరువు, గుడిపేట ఊరచెరువుల్లోకి నీరు రాక, వాటి కింద భూముల్లో పంటలు పండే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లావ్యాప్తంగా అన్ని చెరువుల కిందా ఇదే పరిస్థితి నెలకొన్నది.



ఎండిపోతున్న నారు

● ఎండుతున్న పత్తి

జిల్లాలోని లక్షా 20 వేల ఎకరాల్లో పత్తి సాగవుతుంది. తొలకరి వర్షాలతో 80 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. వర్షాభావం వల్ల మొలకలన్నీ ఎండిపోతున్నాయి. అక్కడక్కడ కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. జిల్లాలోని 1,46,304 ఎకరాల వర్షాధార భూములన్నింటా ఇదే పరిస్థితి నెలకొన్నది. దీంతో వరుణదేవుడిపై భారమేసిన రైతులు ఆకాశం కేసి దీనంగా చూస్తున్నారు. మరో వారం రోజులు ఇదే పరిస్థితి ఉంటే కోట్లాది రూపాయల పెట్టుబడులు నష్టపోవాల్సి వస్తుంది. దీంతో కర్షకుల కాళ్లూ చేతులూ ఆడడం లేదు.

నారు పూర్తిగా ఎండిపోయింది

-పార్వతిరాజం, రైతు, వేంపల్లి



3.3 ఎకరాల్లో నాటు వేసేందుకు నారుపోశాను. వర్షాల్లేక మొత్తం ఎండిపోయింది. కండివాగు కింద సాగుచేసే రైతులందరిదీ ఇదే పరిస్థితి! వానదేవుడు కరుణిస్తేనే బతుకుడు. లేకుంటే చావే గతి!

లోన్ ఎట్ల కట్టుడు?

-అప్పాసు రాజేశ్వరి, కొత్తపల్లి



బ్యాంకు లోను తెచ్చి నారు పోసుకున్నా. ఎకరం భూమి దున్నిచ్చిన. నీళ్ల లేక మొత్తం ఎండిపోయింది. వాన జాడలేకుండా పోయింది. ఇప్పుడు ఏం చేసుడో తెలుస్తలేదు. అప్పు ఎట్లా కట్టుడో అర్థమైతలేదు.

పత్తి మొలకలు మాడిపోతున్నయ్

-దోనోజుల శ్రీనివాస్, ముల్కల్ల రైతు



రెండు ఎకరాల పది గుంటల్ల పత్తి వేసిన. మొత్తం ఎండిపోయింది. వర్షం లేదు. రూ. 40 వేలు ఖర్చు చేసిన. ఒక్క పైసా చేతికి వచ్చేటట్లు లేదు. వానల కోసం చూసి చూసి నెరివడుతున్నం.

ఖరీఫ్ రైతు కన్నీరు

- జిల్లాలో లక్ష లాది ఎకరాల్లో ఎండుతున్న పంటలు
- ప్రమాదపుటంచున పత్తి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా



కాగజ్‌నగర్ మండలంలో ఎండి పోయిన వరినారు

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

కుమరం భీం జిల్లాలో ఖరీఫ్ రైతు కన్నీరుపెడుతున్నాడు. తీవ్ర వర్షాభావ పరిస్థితులో మెట్ట పంటలు తుడిచిపెట్టుకుపోయే ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో ఇప్పటివరకు సాధారణ వర్షపాతం నమోదుకాలేదు. జూన్‌లో వేసిన పంటలన్నీ ఎండిపోతున్నాయి. అడపాదడపా కురుస్తున్న చిరుజల్లులతో నల్లరేగడి భూముల్లోని పంటలు ఆశాజనకంగా ఉన్నా, ఎర్ర, ఇసుక, గరప, రాతి నేలల్లో వేసిన



కెరమెరి మండలం గోయగాంలో పత్తి మొక్కలకు నీరు పోస్తున్నరైతు

పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. 20 రోజులుగా వర్షాలు జాడలేకపోవడంతో పలుప్రాంతాల్లో రైతులు పంటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. కూలీలను పెట్టుకొని సమీపంలోని వాగులు, వంకల నుంచి ఎడ్లబండ్ల ద్వారా నీళ్లను తెచ్చి మొక్కలకు పోస్తున్నారు. జిల్లాలో జూన్, జూలై నెలల సరాసరి వర్షపాతం 545.5 మిల్లీమీటర్లు కాగా, ఇప్పటివరకు కేవలం 288.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 47 శాతం తక్కువ వర్షపాతం వల్ల మెట్ట పంటల పరిస్థితి దారుణంగా మారింది. చెరువులు, కుంటల్లోకి చుక్కనీరు చేరకపోవడంతో వరిపై రైతులు ఆశలు వదులుకుంటున్నారు. నీళ్లు చల్లుకుంటూ నార్లను కాపాడుకుంటున్నా, మరో వారం రోజుల్లో వర్షం కురవకపోతే ఆశలు వదులుకోనున్నారు. ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి మండలాల్లో పత్తి పంటకు వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. అలాగే కాగజ్‌నగర్, సిర్పూర్(టి), బెజ్జూరు, కౌటాల, చింతలమానెపల్లి, పెంచికలపేట, దహెగాం మండలాల్లో పరిస్థితి దారుణంగా ఉండగా, గుడ్డిలో మెల్ల అన్నట్లు వాంకిడి, జైనూర్, లింగాపూర్, సిర్పూర్(యు) మండలాల్లో పంటల కొంత ఆశాజనకంగా ఉన్నాయి.

తీవ్ర నష్టం

- పి.పోశం, సిర్పూర్(టి)



రెండోసారి నాట్ల కోసం మళ్లు సిద్ధం చేసుకోగా, వర్షాలు కురవలేదు. ఓ వైపు పోసిన నారు ఎండిపోతున్నది. దున్నడానికి, నారుపోయడానికి రూ.20 వేలు ఖర్చయింది. పంట చేతికి రాకుంటే అప్పులపాలు కాకతప్పదు. దేవుడిపై భారం వేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్నాం.

ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురు కాలేదు

- ఆదె బాపూజీ, కెరమెరి



నేను 40 ఏళ్ల నుంచి వ్యవసాయం చేస్తున్నా. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురు కాలేదు. మరో నాలుగైదు రోజులు వర్షాలు పడకుంటే పత్తి పంట పూర్తిగా ఎండిపోతుంది. బ్యాంకులు రుణాలు ఇవ్వక, ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పుచేసి విత్తనాలు, ఎరువులు తెచ్చాను. పంట పండకుంటే అప్పులపాలు కావాల్సి వస్తుంది.

కళ్ల ముందే ఎండి పోతున్నాయి

- తలండి మల్లేశ్, బెజ్జూరు



కొద్దిరోజులుగా వర్షాలు లేకపోవడంతో పంటలన్నీ కళ్ల ముందే ఎండిపోతున్నాయి. నేను మూడు ఎకరాల్లో కంది పంట సాగు చేశాను. ఇప్పుడది పూర్తిగా ఎండిపోయే దశకు చేరింది. ప్రభుత్వం స్పందించి, ఆదుకోవాలి.

నాట్లు వేయలేదు..

- జునరగి శ్రీనివాస్, చింతలమానెపల్లి



వర్షాల మీద నమ్మకంతో వరినార్లు పోసుకున్నాం. పొలాలను కూడా సిద్ధం చేసుకున్నాం. కానీ 20 రోజులుగా వాన జాడలేదు. దీంతో నార్లు ఎండిపోయే పరిస్థితి ఉన్నది. పరిస్థితి ఇలాగే ఉంటే వరినాట్లు అనుమానమే. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

జాడలేని వరుణుడు

- కళ తప్పిన ప్రాజెక్టులు
- ఎండుతున్న పంటలు

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

గర్జించే మేఘాలు మూగబోయాయి. వర్షాకాలం మొదలై రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా భారీ వర్షం కురవలేదు. మొదట్లో ఒకటి రెండు వానలకు సంబరపడ్డ రైతులు, వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. జిల్లాలోని 19 మండలాల్లో వివిధ పంటలు సాగుచేశారు. కానీ వరుణుడు మొహం చాటేయడంతో పంటలు ఎండుతుండగా, అన్నదాతలు ఆందోళనలో మునిగిపోయారు. ఎగువ ప్రాంతంలోనూ వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులు, చెరువుల్లోకి వరద నీరు చేరలేదు. ఎండ వేడిమి కారణంగా భూగర్భజలాలూ అడుగంటుతున్నాయి. దీంతో బోర్లు, బావుల కింద మోటార్లు, పట్టుమని పదినిమిషాలు కూడా పోయడం లేదు. దీంతో వర్షాల కోసం రైతులు ఆకాశం కేసి దీనంగా చూస్తున్నారు.

సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి

ప్రాజెక్టు పేరు	పూర్తిస్థాయి నీటి మట్టం	ప్రస్తుత నీటిమట్టం
కడెం	700 అడుగులు	689.975 అడుగులు
గడ్డెన్న	358.7 అడుగులు	358.5 అడుగులు
స్వర్ణ	1183 అడుగులు	1167.8 అడుగులు

● జిల్లాలో తగ్గిన వర్షపాతం..

జిల్లాలో జూన్ నుంచి ఇప్పటి వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం

నిర్మల్ జిల్లా



నిర్మల్ జిల్లా ముథోల్ మండలం చించాల గ్రామంలో వర్షాలు లేక ఎదగని పత్తి

● పెరిగిన సాగు లక్ష్యం..


నిర్మల్ జిల్లాలోని 19 మండలాల్లో గత ఖరీఫ్ కన్నా ఈసారి పంటల సాగు లక్ష్యం పెరిగింది. గతేడాది వర్షాలు పుష్కలంగా కురవడం, జలాశయాలు నిండడంతో ఈ సారి కూడా ఇదే పరిస్థితి ఉంటుందని రైతులు భావించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పంటల సాగు పెంచారు. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం లక్షా47వేల809 హెక్టార్లు కాగా, ఇప్పటి వరకు లక్షా 33వేల675 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారు. 63వేలా 880.4 హెక్టార్లలో పత్తి, 7269 హెక్టార్లలో పసుపు, 37,252 హెక్టార్లలో సోయా, 7691 హెక్టార్లలో కంది, 1450 హెక్టార్లలో పెసర, 4856 హెక్టార్లలో మినుము, 8704 హెక్టార్లలో మక్క సాగుచేశారు. వరి సాధారణ విస్తీర్ణం 16,258 హెక్టార్లు కాగా వర్షాలు లేకపోవడంతో ఇప్పటివరకు కేవలం 300 హెక్టార్లలో మాత్రమే సాగుచేశారు. నమోదైంది. కుభీర్ మండలంలో 128.02 మిల్లీ మీటర్లు, తానూర్‌లో 142.3, ముథోల్‌లో 134.9, భైంసాలో 79.4, కుంటాలలో 99.0, లోకేశ్వరంలో 121.0, దిలావర్‌పూర్ మండలంలో 149.4, సారంగాపూర్‌లో 104.2, నిర్మల్ మండలంలో 94.6, లక్ష్మణచాందలో 98.2, మామడలో 76.4, ఖానాపూర్‌లో 103.6, కడెం మండలంలో 89.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

అప్పులు మిగులుతాయి

- దుడ్డ గంగాధర్, చించాల, ముథోల్ మండలం

ఈ యేడైనా చేసిన అప్పులు తీరుతాయన్న గంపెడాశతో ఖరీఫ్ పనులు ప్రారంభించాం. నాకున్న 6 ఎకరాల భూమిలో 5 ఎకరాల్లో పత్తి, ఎకరాలో వరి సాగుచేశాను. వర్షాలు లేక పత్తి ఎదుగుదల లోపించింది.. సుమారు 60 వేల పెట్టుబడి పెట్టి దేవునిపై భారం వేశాను. పది రోజుల్లో వర్షం కురియకపోతే అప్పులు మిగులుతాయి.

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

========

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
